VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

702880

నంపుటి 18 నంచిక 232] విజయవాడ 27—11—1968 బుధవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు

	దినపత్రిక 12 పేజీలు ఏజంటుద్వారా		ఆదివారం నంచిక 15 పేజీలు పోస్టుద్వారా
సంవత్సరానికి	రు 44-00	....	రు 58-00
6 నెలలకు	రు 22-00	....	రు 29-00
3 నెలలకు	రు 11-25	....	రు. 14-50
నెలకు	రు. 3-75	....	రు 5-00

పొగాకు బ్యారన్ పొయ్యిలు అత్యుత్తమమైనవి
స్టెంకో STENCO
ఫోను నెంబర్లు: 4839 & 4840

కరువు పరిస్థితులపై నిర్లక్ష్యతను ప్రదర్శిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

గవర్నరు ప్రసంగం పైచర్చలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పూల సుబ్బయ్య విమర్శ

కరువుకు కేటాయించిన నిధులు స్వాహా చేస్తున్నారని వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాదు, నవంబరు 26

అక్టోబరు వర్షాల తదుపరి రాష్ట్రంలో కరువు పరిస్థితి తగ్గినట్లు రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. కాని ఉదాహరణకు నిద్దిపేటలో ఈ రోజుకుకూడా మంచినీరు లేదు. ఇలాంటి పరిస్థితులే యింకా అనేకచోట్ల నెలకొని ఉన్నాయి. కరువు పరిస్థితులపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పూల సుబ్బయ్య నేటి శాసనసభలో విమర్శించారు.

గవర్నరు ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై ఆయన ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

దుర్భిక్ష ప్రాంతాలకు సకాలంలో తగు సహాయంఅందటంలేదు. తక్కావీ రుణాలకై లక్షల రూపాయలు కేటాయించినట్లు యిక్కడ లెక్కలు ఉన్నా?, ఆ ప్రాంతాలలో రైతాంగానికి సకాలంలో సక్రమంగా అందటంలేదు. ప్రభుత్వ యంత్రాంగం శీఘ్రతను గుర్తించడంలేదా ఎంతమందికొడిగా కదలుతుందో ఈ ఉదాహరణ చాలు. రైతాంగానికి విత్తనాలుకూడా అందజేయలేని స్థితిలో ఉన్నామని అయన తెలిపారు.

కరీంపంటబాగా దెబ్బతిన్నది. పశువులకు గ్రాసంసరఫరా చేయాల్సి ఉంది. గ్రాసం కొనుగోలుకు రుణంగా రైతుకు రు. 50 లు జిల్లాలో యిస్తున్నారు. అలాగే గుంటూరు జిల్లాకు 14 లక్షలు కేటాయించి రైతుకు రు.200లు లేదా రు.300లుయిస్తున్నట్లువింటున్నాం. ఆ జిల్లా ముఖ్యమంత్రిగారి జిల్లా కావడమో. యేమో అర్థంకాని విషయమని ఆయన చెప్పారు.

కరువు పనులు నిర్వహిస్తున్న ప్రాంతాలలో కూలీలకు దినానికి రెండు రూపాయలు యివ్వాలని భావింపగా, వాస్తవంగా వారికి 1రూపాయి లేదా రు. 1-12లు మాత్రమేయిస్తున్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ మంత్రి దృష్టికి తెచ్చినా యింకా యే విధమైన చర్యలు గైకొన్నట్లు లేదని అయన అన్నారు.

కరువు నిధుల స్వాహా

కరువు నివారణకై కేటాయిస్తున్న ధనాన్ని స్వాహా చేస్తున్నవారున్నారు. అట్టి వారిపై చర్యలు తీసుకోవాలి. దుబారాలు జరుగకుండా చూడాలి. తరచు రాష్ట్రంలో కాటక పరిస్థితులు సంభవిస్తున్నా శాశ్వత కరువు నివారణ సాధించడం ఈ మంత్రి వర్గానికి 21 సంవత్సరాలలో సాధ్యపడలేదు. మెట్ట ప్రాంతాలలో బావులు త్రవించి,విద్యుత్ సరఫరా చేయాలి. కరువు పరిస్థితులునెలకొని ఉన్న ప్రాంతాలలో 40. 50 వేల రూపాయలలో పూర్తి అయ్యే ఇరిగేషన్ పథకాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం పూనుకోవడం లేదని శ్రీ సుబ్బయ్య విమర్శించారు.

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో కరువు నివారణకు రు. 10 కోట్లు కేటాయించామని

(మిగతా 2 వ పేజీలో)

హైదరాబాదులో రాజేశ్వరరావు సంగీత కచ్చేరి

దేశోద్ధారక భవన నిర్మాణ నిధికి

హైదరాబాదు, నవంబరు 26

దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు భవన నిర్మాణానికి నిధులు సేకరించేనిమిత్తం వచ్చే గురువారం నుంచి ఫతేమైదాన్ క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యాన సినీ సంగీత దర్శకులు శ్రీ రాజేశ్వరరావు నాయకత్వాన పాటకచ్చేరి జరుగుతుంది.

భవన నిర్మాణానికి రు. 2 లక్షల విరాళాలు సేకరించడం లక్ష్యం.

ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి దక్షిణ భారతదేశంలోని నేపథ్యగాయకులలో ప్రముఖులైన వ్యక్తులు రానున్నారు.

ప్రముఖ నేపథ్య గాయకులు ఘంటసాల, ఏ. బి. శ్రీనివాస్, సుశీల, జానకి, మాధవపెద్ది, పిఠాపురం నాగేశ్వరరావులు మొట్టమొదటిసారిగా ఒకే వేదికపై తమ కమనీయమైన సంగీతాన్ని మేళవించి పాటలు వినిపించబోతున్నారు.

రైల్వేల సవరణ బిల్లు 'బ్లాక్ బిల్లు'

లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 26

భారత రైల్వేల (సవరణ) బిల్లు బ్లాక్ బిల్లు అని నేటి లోక్‌సభలో పలువురు ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

ఆ బిల్లుపై నేడు తిరిగి చర్చ ప్రారంభమైన సందర్భంగా పై విమర్శ చేశారు.

రమ్మంగు సిబ్బందికి చెందిన ఉద్యోగి డ్యూటీలో ఉండగా మరొక వ్యక్తివచ్చి అతనిని రిలీవ్ చేయనిదే వెళ్ళకూడదని, అలా వెళ్ళే పక్షంలో అతనిని శిక్షించాలని ఈ బిల్లు ఉద్దేశం.

ఈ బిల్లు చూడడానికి అమాయకంగా కనిపించినా. దీర్ఘ కాంబోరాటాలద్వారా సాధించుకున్న హక్కులను అచరణలో అది హరిస్తుందని ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీ సమరేంద్రకుండు అన్నారు.

ఆర్. టి. సి. నాయకులు శ్రీ సుధాకర్ మృతి

బెర్లిన్‌లో శస్త్రచికిత్స అనంతరం:

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం జోహార్లు అర్పించింది.

బెర్లిన్, తూర్పుజర్మనీ, నవంబరు 26

బెర్లిన్‌లో గుండెపోటుచికిత్స పొందుతున్న గుంటూరు శాఖ ఆర్.టి.సి. ఉద్యోగుల యూనియన్ నాయకులు శ్రీ సుధాకరరావు నిన్న సాయంత్రం ఇక్కడ మరణించారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం అయనకు జోహార్లు అర్పించింది.

రక్తనాళాలకు సంబంధించిన వ్యాధికి అయనకు నిన్న శస్త్ర చికిత్స జరిగింది. శస్త్ర చికిత్స ముగిసిన అనంతరం 5 గంటలకు అయనకు గుండెపోటువచ్చి ప్రాణాలను బలిగొంది.

శ్రీ సుధాకర్ తన బాల్య దశ నుంచి కమ్యూనిస్టు ఉద్యమంలోకి ఆకర్షింపబడి నిరంతరం పీడిత ప్రజలకు సేవ జేయడాన్ని పరమావధిగా పెట్టుకున్నారు.

అయన విరుపేట కుటుంబంలో జన్మించి బి. ఏ. వరకు విద్యాభ్యాసాన్ని సాగించారు. విద్యార్థి, యువజనఉద్యమాలలో ప్రముఖ పాత్రను నిర్వర్తించడమేగాక, అనేకమంది

(మిగతా 2 వ పేజీలో)

కాంగ్రెసు నాయకులు గాంధీజీ పేరు చెప్పుకొని బిచ్చమెత్తే "రాజకీయ పాండాలు"

— by agreement with Sankars' Weekly.

దేశంలో రు 622.61 కోట్ల ఆదాయంపన్ను బకాయిలు

రాజ్యసభలో ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ పంత్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 26

దేశం మొత్తంపై ఈ సంవత్సరం మార్చి 31 వ తేదీ నాటికి మొత్తం ఆదాయపు పన్ను బకాయిలు 622 కోట్ల, 61 లక్షల రూపాయల వరకూ ఉన్నదనీ, వీటిలో వసూలు చేసే అవకాశం ఉన్నవి రు 341 కోట్ల, 66 లక్షలనీ, నేడు రాజ్యసభలో ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ చెప్పారు.

ప్రభుత్వం విచారణ జరుపుతున్న, పన్నులు ఎగవేసిన సంస్థలనుగూర్చిన వివరాలను ఇవ్వటానికి శ్రీ మురార్జీ తిరస్కరించారు.

పన్నుల ఎగవేతదార్లను గూర్చి సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వం వారికి రక్షణ కల్పిస్తున్నదని కాంగ్రెస్ సభ్యులు శ్రీ మోహన్ ధారియా విమర్శించారు.

నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ రాజనారాయణ్ ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రి పై విషయాన్ని చెప్పారు.

శ్రీ కులకర్ణి ప్రశ్నకు సమాధానం చెబుతూ అదాయపు పన్ను బకాయిలు మరింత పెరగకుండా నిరోధించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను తెలిపారు.

శ్రీ భూతలింగం పన్నుల విధానాన్ని మరింత సులభతరంగావించడంపై తన అంతిమ రిపోర్టులో చేసిన సిఫార్సులలో కొన్నింటిని ప్రభుత్వం అమలు జరిపిందని మంత్రి చెప్పారు. అదాయాన్ని గూర్చిన పత్రాలపునర్వ్యవస్థీకరణ,పన్నులచెల్లింపుదార్లు ఆ పత్రాలను నింపే విషయమై వారికి సహాయంచేసే గైడెన్స్‌నోట్సు ప్రచురణలకు సంబంధించి భూతలింగం సిఫార్సులను ప్రభుత్వం అమలు జరిపిందని శ్రీ పంత్ చెప్పారు. అంతేకాక అదాయపు పన్నును గూర్చిన లెక్కల తయారీ కాలపరిమితిని నాల్గు సంవత్సరాలనుండి రెండు సంవత్సరాలకు తగ్గించారు.

పన్నుల విధానం పునర్వ్యవస్థీకరణపై శ్రీ భూతలింగం ఇతర సిఫార్సులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయనీ, వాటిపై వాణిజ్య మండలులు, సిపుణుల బృందాలు, ప్రజల అభిప్రాయాలు పరిశీలించాక ఆ విషయమై నిర్ణయం గైకొనబడుతుందనీ మంత్రి చెప్పారు.

ఆదాయపు పన్ను స్థానే పెట్టుబడి పన్ను

అదాయపుపన్ను స్థానే పెట్టుబడి పన్నును ఏర్పరచాలని శ్రీ భూతలింగం చేసిన సూచనను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నదా? అని శ్రీ కులకర్ణి ప్రశ్నించారు. శ్రీ పంత్ సమాధానం చెబుతూ ప్రభుత్వం పరిశీలించనున్న సిఫార్సులలో ఇది కూడా ఒకటని చెప్పారు. ప్రభుత్వం అంతిమ నిర్ణయం తీసుకున్నట్లయితే ఆ విషయం తప్పక పార్లమెంటు ముందుకు వస్తుందని చెప్పారు.

తక్కువ అదాయపు గ్రూపుల కేసులు సత్వరం పరిష్కరించేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదనీ, వారి అదాయపు పన్ను బకాయిలు పెరగకుండా చర్యలు తీసుకోబడుతున్నాయని చెప్పారు.

పెట్టుబడిదారులు,సినిమాతారలు,పెద్దపెద్ద లాయర్లు సక్రమంగా అదాయపు పన్నును చెల్లిస్తున్నారో. లేదోచూచేందుకు ప్రభుత్వం ఏదైనా ప్రత్యేకయంత్రాంగాన్ని ఏర్పరచిందా అని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా ప్రశ్నించారు.

వివిధ స్థాయిల అదాయపు పన్ను బకాయిల సమగ్రతకు వివిధ అదాయపు పన్ను అధికారులకు బాధ్యతలను ఏ విధంగా నిర్ణయించింది మంత్రి వివరించారు.

వివరాల వెల్లడికి మురార్జీ తిరస్కృతి

దేశంలో పన్నులు, వాణిజ్య సుంకాలు ఎగవేసినందుకు ప్రభుత్వం దర్యాప్తు జరుపుతున్న సంస్థల పేర్లన్నిటిని చెప్పటానికి మురార్జీ దేశాయ్ నేడు రాజ్యసభలో తిరస్కరించారు.

పన్నుల ఎగవేతదారులను గూర్చిన సమాచారాన్ని ప్రభుత్వం ఇవ్వకుండా వారికి రక్షణ కల్పిస్తున్నదని కాంగ్రెసు సభ్యులు శ్రీ మోహన్ ధారియా విమర్శించారు.

ఈ విషయాలను వెల్లడిచేస్తే మరికొన్ని నిజాలు బయటపడకుండా ఉండిపోతాయని స్టేట్‌మంత్రి శ్రీ కె. సి. పంత్, ఈ విమర్శను తిరస్కరిస్తూ చెప్పారు.

మధ్యలో శ్రీ మురార్జీ కల్పించుకుని దర్యాప్తు సాధారణంగా శీఘ్రంగా జరుగుతుందని చెప్పారు. ఒకటి అన్వేషణ జరిపి డాక్యుమెంట్లను స్వాధీనంచేసుకోవటం రెండవది ఎగవేతలనుగురించి ప్రశ్నించటం జరుగుతుందని ఈ విధానాలలోను వ్యక్తులకు తమపై విచారణ ప్రారంభమైందని తెలుసుకోగల్గుతారని మురార్జీ చెప్పారు.

25 ఎకరాలకు పైబడ్డ రైతులకు స్టేట్ బ్యాంక్ అప్పులు

శాసనసభలో వ్యవసాయమంత్రి వెల్లడి

హైద్రాబాద్, నవంబరు 26

25 ఎకరాలు, అంతకు ఎక్కువ భూములుకల రైతాంగానికి విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాల కొనుగోలు నిమిత్తం రు. 50 వేల వరకు అప్పులు ఇవ్వడానికి హైదరాబాదు బ్యాంకు పథకం తయారు చేసిందని నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

25 ఎకరాలు అంతకుమించి భూములు కల రైతాంగానికి స్వల్ప, మధ్య, దీర్ఘకాల రుణాలు యిచ్చేందుకు హైదరాబాదు స్టేట్ బ్యాంక్ ఒక ఎత్తకాన్ని రూపొందించినట్లు శ్రీ స్వర్ణవేమయ్య (కమ్యూ) ప్రశ్నకు వ్యవసాయ మంత్రి సమాధానం యిచ్చారు.

ఈ పథకంక్రింద వంద హామీపైన, ఎక్కువ వంటలువండే, సంకరజాతి విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు వగైరాలు కొనేందుకు, వేతనాల చెల్లింపుకు రు. 50,000 లు రుణాలు యివ్వబడతాయని అన్నారు.

ఇందుకు ప్రత్యేకంగా వంటలను వేటినీ ఇన్సూరు చెయ్యనవసరంలేదు. ట్రాక్టర్లు, పైపులర్లు, మరనాగళ్లు, పంపుసెట్లు వగైరా వ్యవసాయ యంత్ర పరికరాల కొనుగోలుకు కూడారుణాలుయివ్వబడతాయి.కానిఅటువంటి రుణాలకు దరఖాస్తు చేసే రైతుకు కనీసం 25 ఎకరాల భూమి వుండాలి. రైతు కొనే పరికరాల ఖరీదుపై 75 శాతం వరకు రుణం యివ్వబడుతుందనీ. అందుకు యిన్సూరు చెయ్యాలనీ మంత్రి చెప్పారు.

మూడవ పథకంక్రింద 10 ఎకరాలుఅంతకంటెఎక్కువభూమిగల రైతాంగానికిగొట్టపు బావుల, కట్టుడు బావుల నిమిత్తం రుణాలు యివ్వబడతాయనీ. నాల్గవ పథకం క్రింద భూసార పరిరక్షణ, అభివృద్ధి నిమిత్తం రుణాలు యివ్వబడతాయనీ, ప్రస్తుతం యీ పథకం మైసూరు రాష్ట్రంలోని రాయచూర్ జిల్లాకు పరిమితం చేయబడిందనీ అన్నారు.

వ్యవసాయి యంత్రాలు, పరికరాలుకొనేందుకు ఇచ్చేరుణాలకుకనీసం25 ఎకరాలభూమి కలిగివుండాలనే నిబంధనను రద్దుచేయాలనీ ఏ కార్యక్రమమైన పేద రైతాంగానికి సహాయం చేసేటట్లు వుండాలనీ పలువురు సభ్యులు తెలియజేశారు.

వ్యవసాయరంగంపై వాణిజ్యబ్యాంకులు దృష్టి సారించడంలేదనీ ఒత్తిడితెయ్యడం ప్రారంభమైందనీ, యిది తొలిపని మాత్రమేననీ, తర్వాత చిన్న కమతాలకు కూడా యీ పథకం విస్తరింపబడుతుందనీ శ్రీ తిమ్మారెడ్డి సమాధానం చెప్పారు.

సహకార రంగం రు. 40 లోట్లుమాత్రమే రుణం యిచ్చేందుకు కార్యక్రమం చేసుకుందనీ, పైవ్యక్తులు రుణాలుయివ్వడానికి నిషేధిస్తామని ప్రభుత్వం అంటూందనీ, ఈ పరిస్థితిలో చిన్న రైతాంగం పరిస్థితి ఏమౌతుందనీ శ్రీ ప్రగడ కోటయ్య (కాం.)

(మిగతా 2 వ పేజీలో)

నిరవధిక సమ్మెకు ఎల్. ఐ.సి.ఉద్యోగుల సంసిద్ధత

హైదరాబాదు, నవంబరు 26

జీవితబీమా ఉద్యోగుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు హైదరాబాదు డివిజన్‌లోని అన్ని బ్రాంచి సంఘాలను కలుసుకొని వచ్చారు.

సమ్మె నట్ల అన్నిచోట్ల ఉత్సాహం ప్రదర్శింపబడుతుంది.

1968 డిసెంబరు 5 నుండి జరగనున్న నిరవధిక సమ్మెలో నూటికి నూరు మంది పాల్గొన నున్నారని తాము భావిస్తున్నట్లు హైదరాబాదు డివిజన్ ప్రధాన కార్యదర్శి ఒక పత్రికా ప్రకటనలో తెలియ జేశారు.

మార్క్సిస్టు ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యాన గోష్ఠి

హైదరాబాదు, నవంబరు 26

భారతదేశంలో వర్తమాన పరిస్థితి మన కర్తవ్యంపై మార్క్సిస్టు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యాన రేపు నారాయణగూడలోని వై. యం. సి. ఎ. లో సాయంత్రం 6 గంటలకు జరుగనున్న గోష్ఠిలో శ్రీ టి. నాగిరెడ్డి ప్రసంగిస్తారు.

పై గోష్ఠిలో పాల్గొనవలసిందిగా కన్వీనరు శ్రీ ఎ. ప్రభాకరరావు విజ్ఞప్తి చేశారు.

ప్రతిభ ఏజంట్లకు, పాఠకులకు విజ్ఞప్తి

"ప్రతిభ" సచిత్ర వారపత్రిక 15—11—68 సంచిక నుండి వెలువడుటలేదు. ప్రతిభకు ఎడిటర్, ప్రింటర్, పబ్లిషర్ డిక్లరేషన్ శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు పేరుమీదనే వుండుటచే వారి డిక్లరేషన్ రద్దు చేసుకోనుటకున్నూ, వారి స్థానే శ్రీ మద్దుపూడి చంద్రశేఖరరావు గారు ప్రింటర్, పబ్లిషర్‌గా కొత్త డిక్లరేషన్ పొందుటకుగాను కృష్ణా జిల్లా మేజస్ట్రేట్‌గారికి దరఖాస్తులు పెట్టబడి వున్నవి. వాటిపై జిల్లా మేజస్ట్రేటువారు ఇంకా ఏమీ ఉత్తర్వులు యివ్వనందున, ప్రతిభ ప్రచురణ తాత్కాలికంగా నిలిపివేయక తప్పలేదు. త్వరలోనే ఆ విషయం పరిష్కారం కాగలదని, వారపత్రిక త్వరలో తిరిగి వెలువడగలదని ఆశిస్తున్నాం. ఈ లోగా వేలాది పాఠకులకు, ఏజంట్లకు కలిగిన అసౌకర్యానికి విచారించుచున్నాం.

జనరల్ మేనేజర్,
విశాలాంధ్ర

సుప్రీం కోర్టుచే శ్రీ చెన్నారెడ్డి అప్పీలు కొట్టివేత

న్యూఢిల్లీ, నవంబరు 26

తన ఎన్నిక చెల్లనేరదంటూ ఆంధ్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలుచేస్తూ డాక్టర్ చెన్నారెడ్డి పెట్టిన అప్పీలును సుప్రీంకోర్టు నేడు కొట్టివేసింది.

కేంద్ర ఉక్కు శాఖ మాజీ మంత్రి శ్రీ చెన్నారెడ్డి అవినీతి పద్ధతులలో గత ఎన్నికలలో గెలిచారని ఆ నియోజకవర్గంలో అయన ప్రత్యర్థి శ్రీ వందేమాతరం రామచంద్రరావు తెచ్చిన దావాపై చెన్నారెడ్డి ఎన్నిక చెల్లనేరదంటూ ఆంధ్ర హైకోర్టు తీర్పుచెప్పిన విషయం పాఠకులకు తెలిసిందే.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కిదాయితుల్లా చెన్నారెడ్డి అప్పీలును కొట్టివేస్తూ ఉత్తర్వు జేశారు. తీర్పుకుగల కారణాలను తరువాత ప్రకటిస్తామని తెలియజరిచారు.

మహారాష్ట్రలో పత్తి గింజలు బాగుచేసే ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, నవంబరు 26

మహారాష్ట్రలో ఇటీవల పత్తి పంట సహకార రంగంలో పత్తిగింజలు బాగుచేసే ఫ్యాక్టరీని ఈ సంవత్సరం ఆఖరికి నెలకొల్పుతారు. దీనికి సుమారు రు. 10 లక్షల వ్యయం అవుతుంది.

అందరిని ఆకర్షించే వినోదభరిత చిత్రం!
30వ తేదీ విడుదల



రవికుమార్ మూవీస్ సమర్పించు
రామకుమార్ ఫిలిమ్స్‌వారి
గలాటా పెళ్ళిళ్లు
దర్శకత్వం: సి. వి. రాజేంద్రన్ —విజయ కంబైన్స్ రిలీజ్



కేంద్ర ఉద్యోగులపై కేసుల ఉపసంహరణకు యోచన

కేరళ శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

తిరువనంతపురం, నవంబరు 26

సెప్టెంబరు 19 న జరిగిన ప్రభుత్వోద్యోగుల సమ్మెలో పాల్గొన్న కేంద్ర ప్రభుత్వోద్యోగులపై పెట్టబడిన కేసులను ఉపసంహరించే విషయం తమ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కేరళ ముఖ్య మంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్ నంబూద్రిపాద్ నేడు శాసనసభలో చెప్పారు.

కోర్టు అంగీకరించేటట్లయితే. ఆగస్టు 21 న అకౌంటెంటు ఫెరాలో సందర్భంగా పెట్టబడిన క్రిమినల్ కేసులను కూడా ఎత్తి వేయవలసిందిగా ప్రభుత్వం యిదివరకే ఉత్తర్వులు పంపిందని ఎలుపురి అనుబంద ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

ప్రభుత్వోద్యోగులపై కేసుల ఉపసంహరణకు అడ్వకేట్లను నియమించడం ద్వారా కేంద్రప్రభుత్వం వ్యతిరేకించనున్నట్లువచ్చిన వార్తపై ప్రభుత్వం ఏవిధంగా భావిస్తోందని ప్రశ్నించగా, "ఆ వార్తలే నిజమైతే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంబంధాలను బలహీన పరిచేందుకు ఆలోచించి చేయబడిన తర్కగా దాన్ని భావించవలసివుంటుందని" నంబూద్రిపాద్ అన్నారు.

కేంద్ర హోంమంత్రి ప్రకటించిన విధానం దృష్ట్యా. కేసుల ఉపసంహరణకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే చర్య అనుగుణమేనా? అని అడగ్గా, కేంద్ర ప్రభుత్వ విధానాన్ని మొదటినుండి చివరవరకు తుచ తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాల్సిన అవసరం లేదని నంబూద్రిపాద్ చెప్పారు.

కె. యల్. రావుకు డాక్టరేట్ ప్రదానం

రూర్కీ, నవంబరు 26

కేంద్ర విద్యుత్, ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. యల్ రావుకు, దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ జగజిత్‌సింగ్ నేడు జరిగిన స్నాతకోత్సవంలో రూర్కీ విశ్వవిద్యాలయం డాక్టర్ ఆఫ్ సైన్సుడిగ్రీని ప్రదానం చేసింది. జగజిత్‌సింగ్ ప్రజలకు అర్థమయే లేఖక భాషలో విజ్ఞానశాస్త్ర గ్రంథాలు రాస్తారు.

భవిష్యత్తులో దేశ అభివృద్ధి బాధ్యత యావత్తు ఇంజనీర్ల పైకలదని స్నాతకోత్సవంలో డాక్టర్ రావు ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.

పొరుగు రాష్ట్రాల నుండి విద్యుత్ కొనుగోలు నిలుపుదల

హైదరాబాద్, నవంబరు 26

త్వరలో మైసూర్, మద్రాసు రాష్ట్రాల నుండి విద్యుత్‌కొనుగోలును ఆపివేయాలని ఆంధ్ర ప్రభుత్వం సంకల్పించింది.

1967-68 సంవత్సరంలో 14.93 మిలియన్ యూనిట్ల విద్యుత్ తాము కొనుగోలు చేసినట్లు రాష్ట్రవిద్యుత్‌బోర్డు పరిపాలనావ్యవహారాల నివేదికలో తెలియచేశారు.

రాష్ట్ర విద్యుత్‌బోర్డు తగినంత విద్యుత్ సరఫరా చేస్తున్నా హోట్లేక్ స్థాయి సరితృప్తి కరంగా వుండటానికి వీలుగా హిందూపురం వద్ద యింకా విద్యుత్ కొనుగోలుచేస్తున్నారు.

కర్నూల్, గుత్తి, ధర్మవరం మధ్య 132 కిలోవాట్ల, శ్రీశైలం-కడప-చిత్తూరుల మధ్య 220 కిలోవాట్ల లైను నిర్మింపబడిన తరువాత యితర రాష్ట్రాలనుండి విద్యుత్ కొనుగోలు ఆపుచేస్తాడు.

కటక్‌లో కర్ఫ్యూ విధింపు

లూటీలు, దహనకాండ వలన

కటక్, నవంబరు 26

కటక్‌లో నేడు కర్ఫ్యూ విధించారు. ఈరోజు ఉదయం కొంతమంది వ్యక్తులు షాపులను, హోటళ్ళను, ఇతర సంస్థలను లూటిచేసేందుకు ప్రయత్నించటంతో కర్ఫ్యూ విధింపడం జరిగింది.

మహమ్మదీయ బజార్‌లో విద్యార్థులు మేళతాళాలతో ప్రదర్శన జరపటంవలన నిన్న సంభవించిన అవాంఛనీయ సంఘటనలదృష్ట్యా 144 సెక్షన్‌క్రింద పట్టణంలో నిషేధాజ్ఞలను విధించారు.

ఈరోజు జరిగిన లూటీ దహనకాండ, దౌర్జన్యాలవలన రెండు బ్యాంక్ బిల్డింగ్‌లు, అనేక షాపులు పూర్తిగా ధ్వంసం అయిపోయాయి. ఈ సందర్భంగా 8 గురు వ్యక్తులకు గాయాలు తగిలాయి. గాయపడిన వారిలో ఒక విద్యార్థి పరిస్థితి ఆందోళనకరంగా వున్నది. విద్యార్థులకు, స్థానిక ప్రజలకు జరిగిన ఘర్షణవలన ఈ పరిస్థితి ఏర్పడింది.

దహనకాండను స్థానిక అగ్నిమాపక దళాలవారు అదుపులో పెట్టలేకపోయారు.

మేళాలతో ప్రధాన వీధులలో ప్రదర్శన చేసేందుకు హిందువులకు హక్కు వున్నదని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత జరిగిన సంఘటనలో ఈ రోజు జరిగినది ప్రధానమైనది.

అంతర్ కాలేజీ ఫుట్‌బాల్ పోటీలో గెలుపొందిన కాలేజీ విద్యార్థుల బృందం వీధులగుండా ప్రదర్శన చేసుకుంటూ పోతున్న సమయంలో విద్యార్థులకు, ప్రజలకు దేవాలయంవద్ద విన్న ఘర్షణ జరిగింది. చిన్న పాటి ఘర్షణలతో ప్రారంభమయిన తగవు, గృహదహనాలు, దౌర్జన్యకాండ, లూటీల వరకు పోయింది.

బాష్పవాయు ప్రయోగం

స్థానిక కాలేజీవద్ద గుమికూడిన విద్యార్థులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. ఈ సందర్భముగా ఒక విద్యార్థి గాయపడ్డాడని పోలీసులు తెలియచేశారు.

ఇతర కాలేజీలనుండి విద్యార్థులు వచ్చిన తరువాత ప్రదర్శన చేయాలని ఆ కాలేజీ విద్యార్థులు భావించారని పోలీసులు తెలియచేశారు. ప్రస్తుత పరిస్థితిపై చర్చించేందుకు కాలేజీలలో విద్యార్థుల సమావేశాలుజరిగాయి.

రాత్రి అంత ఉద్రిక్త పరిస్థితి కొనసాగింది, అనేక బోట్ల గృహదహనాలు జరిగాయి. కాలేజీ ప్రాంతం, డోర్జ, ఆలీషా బజారు, తుల్సిపూర్, కట్‌చేరి ప్రాంతాలలో అనేక గృహదహనాలు జరిగాయి.

మంటలను ఆర్పేందుకు అదనంగా భువనేశ్వర్, కుర్ద, దెన్‌కనల్‌లనుండి అగ్నిమాపక దళాలు రప్పించబడ్డాయి.

అప్టన్ సింక్లయిర్ మృతి

ప్రఖ్యాత అమెరికన్ నవలా రచయిత

బౌండ్‌బ్రూక్ న్యూజర్సీ, నవంబరు 25

ప్రపంచ ప్రఖ్యాత అమెరికన్ నవలా రచయిత అప్టన్ సింక్లెర్ నేడిక్కడ కన్నుమూసారు.

ఆయన దాపక్ష భావాలుగల రచయిత అయిన వయసు 90 సంవత్సరాలు సింక్లెర్ 1878 లో జన్మించారు.

ఈయన పోవలిస్టుభావాలుగలవి ఉండేవాయి. ఈయన రచనలలో ప్రధానమైనవి 'ది జంగిల్' (1906). కోట్టన్ (1928). ది బ్రాస్ చెక్ (1919). 1940 లో 'లానాడ్' అనే నవలకు పులిట్జర్ బహుమతి ప్రాప్తించింది. వీటికి ప్రపంచమంతటా ప్రఖ్యాతి లభించింది.

కరువు పరిస్థితిపై నిర్లక్ష్యత

(1 వ పేజీ తరువాయి)

అంటున్నారు. ఇది ఏనుగులు లినేవాడికి ఏనుగులు పిందాడుచుబా ఉన్నదని ఆయన అన్నారు.

మద్యనిషేధాన్ని రద్దు చేసి, ధనిక వర్గాలపై పన్నులు పెంచి తద్వారా వచ్చే కోట్లాది రూపాయలను అభివృద్ధిప్రణాళికలను వినియోగించడం మంచిదని చెప్పారు.

శ్రీ లచ్చన్న ప్రసంగం

అంతకుముందు ప్రతిపక్ష నాయకులు శ్రీ లచ్చన్న ప్రసంగిస్తూ సభ్యుల ఉత్తరాలకు మంత్రులు జవాబులు పంపడంలో నిర్లక్ష్యాన్ని ప్రస్తావిస్తూ, అది సభ్యులను అగౌరవ పరచడమేనని అన్నారు

సంప్రదింపుల కమిటీల విషయంలో ప్రతిపక్షపార్టీలను సంప్రదించకుండా సభ్యులను నియమిస్తున్నారు. ధాన్యసేకరణ విధానాన్ని ప్రజాక్షంలో సంప్రదించకుండానే నిర్ణయించారని ఆయన విమర్శించారు.

చెనుకబడిన ప్రాంతాలలో ప్రతి సమితికి ఒక రిగ్గు యంత్రాన్ని సరఫరా చేయాలని అన్నారు.

విద్యా విధానం విద్యార్థులపై ప్రయోగం చేస్తున్నట్లు ఉన్నదని ఆయన విమర్శించారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ భాస్కరరావు గవర్నరు ప్రసంగాన్ని బలపరుస్తూ నవంబరు 4, 5, 6 తేదీలలో తుపాను వల్ల జరిగిన నష్టాన్ని గవర్నరు ప్రసంగంలో ప్రస్తావించనందులకు విచారం వ్యక్తం చేశారు.

డా. పి. వి. జి. రాజు (కాం) మాట్లాడుతూ అఖిల భారత స్థాయిలో మెడికల్ సర్వీసు అవసరమన్నారు.

భారీ పరిశ్రమల కంటే చిన్నతరహా పరిశ్రమలను అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.

శ్రీయుతులు యం. బి. రాఘవరావు, (ఇండి) మాదె వెంకటనారాయణ (కాం), నలఉద్దీన్ ఒవైసీ (ముస్లిమ్). యం. యం. హషీం (కాం), అంజిరెడ్డి (ఇండి) ప్రగడ కోటయ్య (కాం). కె. బుచ్చిరాయుడు (యస్. యస్. పి.). జి. సత్యనారాయణరావు (కాం). టి. పుణ్యశీతమరావు (డి. యఫ్.) నేటిపర్యంతో పాల్గొన్నారు. వర్షం రేపుకూడా కొనసాగుతుంది.

పాక్‌లోని పలు నగరాలలో అయూబ్ వ్యతిరేకప్రదర్శనలు

రాజకీయ నాయకుల విడుదలకు డిమాండ్

అనేక బస్సులు దగ్ధం; ప్రదర్శకులపై లాఠీఛార్జీ;

కరాచీ, నవంబరు 25

పశ్చిమ పాకిస్తాన్‌లోని నాలుగు నగరాలలో అయూబ్ ఖాన్ వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి. అయూబ్ చిత్రపటాలు, బస్సులు ప్రదర్శకులచే తగులబెట్టబడ్డాయని అధికారులు తెలియ జేశారు.

అరెస్టు చేయబడిన రాజకీయ నాయకులను ఉద్యోగాను విడుదలచేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లాహోర్‌లో విద్యార్థులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలిస్తూ ప్రదర్శనలు జరిపారు. రెండుబస్సులను తగులబెట్టారు. మరో 50 బస్సులను ధ్వంసం చేశారు.

పాకిస్తాన్ ప్రజాతంత్ర ఉద్యమం తరపున జరిగిన యీ ప్రదర్శనలు, లాహోర్, రావల్పిండి పెషావర్, కరాచీలో తీవ్రతరంగా సాగాయి.

రావల్పిండిలో బస్సులను, అయూబ్ బొమ్మలను తగులబెడుతున్న విద్యార్థులను పోలీసులు చెదరగొట్టారు. వారిపై లాఠీలు ప్రయోగించారు.

ఇక్కడ 200 మంది కార్మికులు శాంతియుత ప్రదర్శన జరిపారు.

యూనివర్శిటీ ఆర్డినెన్స్ ఉపసంహరణ

వివాదాస్పద యూనివర్శిటీ ఆర్డినెన్సును ఉపసంహరించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని విద్యామంత్రి చెప్పారు.

ఈ ఆర్డినెన్సువల్ల విద్యార్థుల ఆగ్రహావేశాలను ప్రభుత్వం గమనించిందనిచెప్పారు.

సుధాకర్ మృతి

(1 వ పేజీ తరువాయి)

విద్యార్థులను, కమ్యూనిస్టు ఉద్యమంలోనికి కార్యకర్తలుగా తీసుకవచ్చారు.

విద్యాభ్యాసం ముగిసిన అనంతరం ఆయన ఒంగోలు పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిగా పనిచేశారు. తరువాత ఆయన ప్రదేశ్ ఆర్. టి. సి. ఎంప్లాయిస్ యూనియన్, గుంటూరు బ్రాంచి కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం ప్రదేశ్ ఆర్.టి.సి. యూనియన్ ఉపాధ్యక్షులయారు.

ఆయన గుంటూరు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు.

శ్రీ సుధాకర్ చాల నిరాడంబరజీవి. తన కష్టాలతోపాటు తోటి కార్యకర్తల కష్టాలను గురించి ఆలోచిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కూడ సహాయ పడుతూండేవారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సంతాపం

హైదరాబాదు, నవంబరు 26

బెర్లిన్‌లో శస్త్రచికిత్స పొందిన తదుపరి గుండె ఆగిపోయిన కారణంగా అకాల మరణానికి గురైన గుంటూరు జిల్లా ఆర్. టి. సి. ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు కామ్రేడ్ సుధాకరరావుకు ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యవర్గం తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నది.

కార్యవర్గం తీర్మానంలో ఇలా ఉంది.

"కామ్రేడ్ సుధాకర్ విద్యార్థిగానేకాక ఒంగోలులో ట్యుటోరియల్ కాలేజీలో అధ్యాపకుడుగా ఉంటూ, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తగా విద్యార్థి, వ్యవసాయ, కార్మిక ఉద్యమాలలో పాల్గొన్నారు. ఆయన 1962 నుండి గుంటూరు జిల్లాలో ఆర్.టి.సి. ఎంప్లాయిస్ యూనియన్ నిర్మాణంలో కృషిచేసి జిల్లాలో అందరి అభిమానాన్ని పొందిన కార్మిక నాయకుడు. ఆయన బెర్లిన్‌లో శస్త్రచికిత్సలకు సంబంధించిన వ్యాధికి శస్త్రచికిత్స పొందినతదుపరి 5 గంటలకు మరణించారు."

"పేద కుటుంబంలో జన్మించి పట్టభద్రుడై ఉద్యోగాన్నిహూడా వదలుకొని పార్టీ కార్యకర్తగా కార్మికవర్గంలో పనిచేస్తూ ఆరోగ్యం కోల్పోవటం జరిగింది.

"పీడిత ప్రజల ఉద్యమ నిర్మాణంలో జిల్లాలో ఒక ముఖ్య కార్యకర్తగా బాధ్యత నిర్వహిస్తూ, అకాల మరణానికి గురైన కామ్రేడ్ సుధాకర్‌కు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం జోహార్లు అర్పిస్తున్నది. ఆయన కుటుంబానికి గాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది."

సంతాప సూచకంగా కార్యవర్గ సమావేశాన్ని కొలదిసేపు వాయిదా వేశారు.

స్టేట్ బ్యాంక్ అప్పులు

(1 వ పేజీ తరువాయి)

ప్రశ్నించారు.

వ్యవసాయరీఫైనాన్సింగ్ కార్పొరేషన్‌తో సహా అనేక సంస్థలు వ్యవసాయ ఎత్తులకు అప్పులిచ్చేందుకు యిప్పుడు ముందుకు వస్తాయని తిమ్మారెడ్డి చెప్పారు.

సహకార సంఘాలనుండి తీసుకున్న రుణాలు, పై ఎత్తకాల నుండి రుణాలు పొందేందుకు అనర్హతకాదని శ్రీ పూల సుబ్బయ్య (కమ్యూ) చెప్పారు.

స్థానిక అడెమ్యు మెమోరియల్ పాఠశాలను సక్రమ పద్ధతిలో పెట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వి. గున్నయ్య (కాం) కోరారు.

ఈ పాఠశాల వ్యవహారాలను పరిశీలించేందుకు ప్రభుత్వం యిద్దరుఅధికారులను నియమించిందనీ, ఆపాఠశాల ఉపాధ్యాయులకు ప్రభుత్వమే నేరుగా వేతనాలను చెల్లిస్తుందనీ, యీ పాఠశాలకు చెందిన వ్యవహారాలు కోర్టులో వున్నందున, వాటి పర్యవసానం తేలినతర్వాతనే, యితర చర్యలు తీసుకోవడం సాధ్యమనీ మంత్రి చెప్పారు.

అంతకుముందు శ్రీ కె. రామనాథం, శ్రీమతి జె. ఈశ్వరీబాయి వేసిన ప్రధాన ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ నరసింహారావు సమాధానం యిస్తూ, ఆ పాఠశాల కార్యదర్శి జిల్లా సంక్షేమ కార్యాలయంనుండి విద్యార్థులకు ఉపకార వేతనాల పంపకం నిమిత్తం రు. 11,290 లు తీసుకున్నాడనీ, కాని ఆ మొత్తం పంపకం చెయ్యలేదనీ చెప్పారు.

సభలు - సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తి దారుల కార్యాచరణ కమిటీ కార్యవర్గ సమావేశం నవంబరు 28 న మధ్యాహ్నం 2 గంటలకు తణుకులో జరుగుతుంది. లోగడ తెలియపరిచినట్లు నవంబరు 30 వ తేదీనకాదు.

కాలికట్‌లో ఇద్దరు అరెస్టు

పోలీసులపై దాడిచేశారన్న ఆరోపణతో

కాలికట్, నవంబరు 26

స్థానికపోలీసు సూపరింటెండెంటు కార్యాలయ సెంట్రీమీద సోడాసీసాలు విసరిన ఆరోపణపై పోలీసులు ఇద్దరు వ్యక్తులను కస్టడీలోకి తీసుకున్నారు. నెల్లదేకి ఎటువంటి గాయాలు తగలలేదు

ఈ సంఘటన ఈరోజు తెల్లవారుజామున జరిగిందని పోలీసులు తెలియజేశారు. నలుగురు వ్యక్తులు రిక్షాపైవచ్చి సూపరింటెండెంటు కార్యాలయ సెంట్రీపై నాలుగు సోడాసీసాలు విసరి పారిపోయారని, పారిపోయినవారిలో ఇద్దరిని పట్టుకోవటం జరిగిందని పోలీసులు తెలియచేశారు.

భూస్వామిపై దాడి

అలెప్పీ, నవంబరు 25

5000 ఎకరాలు వున్న భూస్వామి కార్యాలయంపైన, ధాన్యపు కొట్టుపైన దాదాపు 400 మంది వ్యవసాయ కార్మికులు దాడి చేసినట్లు ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నాయి. వీరందరూ మార్క్సిస్టు పార్టీ ఆధ్వర్యంలోవున్న యూనియన్‌కు చెందినవారని తెలుస్తున్నది.

మార్క్సిస్టుపార్టీనాయకుని ఖండన

భూస్వామికి చెందిన కిరాయిమూక, వ్యవసాయ కార్మిక సంఘనాయకులపై దాడి చేశారని అలెప్పీ జిల్లా మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ వి. యస్. అచ్యుతానందన్ విమర్శించారు. కాలాలని భూస్వామి కిరాయిమూక జరిపిన దాడిని వ్యవసాయ కార్మికులు చేశారని ఆరోపించటం తగదని ఆయన అన్నారు.

13 మంది అరెస్టు

కాలికట్, నవంబరు 25

పుల్‌పల్లి వైర్‌లెస్ స్టేషనుపై మొన్న జరిగిన దాడి సందర్భంగా ఇప్పటివరకు 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

తెలిచ్చేరి సంఘటనల వెనుక చావన్ అదృశ్య హస్తం

తెలిచ్చేరి, పుల్‌పల్లి సంఘటనల వెనక హోంమంత్రి శ్రీ పి. టి. చావన్ అదృశ్య హస్తం వున్నదని శ్రీ గోపాలన్ అన్నారు. కేంద్ర గూఢచారిశాఖ వెనుకవుండి శ్రీ చావన్ ఈ సంఘటనలను నడిపిస్తున్నారని ఆయన విమర్శించారు.

ప్రధానికి గోపాలన్ విజ్ఞప్తి

మద్రాసు, నవంబరు 25

అంగాడిపురం ధాలీ దేవాలయంవద్ద జరుగుతున్న ఆందోళన వెనకవున్నశక్తులను కనుగొనేందుకు ప్రయత్నించవలసిందిగా కేరళ మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రధానిని కోరారు. పిల్లాపురం జిల్లా ఏర్పాటుకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలోని విషాన్ని కూడ తెలుసుకొనవలసిందిగా ప్రధానిని శ్రీ గోపాలన్ కోరారు.

కేలప్పన్ నిరశన విరమణ

పాల్ఘాట్, నవంబరు 25

సర్వోదయ నాయకుడు శ్రీ కె. కేలప్పన్ తన నిరాహారదీక్షను నేడు విరమించారు. శ్రీ కేలప్పన్ గత మూడు రోజులుగా పెరింటల్ మన్న పోలీసు స్టేషన్లో నిరశన దీక్షను కొనసాగించారు.

ఒరిస్సా

తుపాన్ బాధితులకు రు. 5.78 కోట్లు సాయం

కేంద్ర ప్రభుత్వ ప్రతినిధివర్గం సిఫార్సు

న్యూఢిల్లీ, నవంబరు 25

ఒరిస్సాలోని తుపాన్‌కు గురయిన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలకుగాను 5.78కోట్లు రూపాయలు కేటాయించాలని అక్కడ పర్యటించిన కేంద్ర ప్రభుత్వ బృందం నేడు సిఫారసు చేసింది.

ప్రణాళికాసంఘ సలహాదారు శ్రీ పి. కె. జె. మీనన్ నాయకత్వాన ఈ ప్రతినిధి వర్గం అక్కడ పర్యటించింది.

ఈ 5.78 కోట్ల రూపాయలలో 45 లక్షలు దెబ్బతిన్న జాతీయ రహదారి మరమత్తుకు ఉపయోగించాలని తెలిపింది.

ఈ ప్రతినిధివర్గంలో రవాణా, ఇంధన, విద్యుత్ శాఖలకు చెందినవారు ఒక్కొక్కరున్నారు.

సోవియట్ కళాకారుల నృత్య ప్రదర్శనలు

హైద్రాబాదులో

హైద్రాబాద్, నవంబరు 26

ఇస్కస్ హైద్రాబాదుశాఖ ఆధ్వర్యాన రేపు ఉదయం 11.30 నుంచి 12.30 గంటల వరకు సోవియట్ కళాకారులు నృత్య ప్రదర్శనలిస్తారు.

27, 28 తేదీలలో రవీంద్ర భారతిలో కూడ వీరి నృత్య ప్రదర్శనలుంటాయి.

ఇస్కస్ మహాసభకు చురుకుగా సన్నాహాలు

రాజమండ్రి, నవంబరు 26

నవంబర్ 30, డిసెంబర్ 1 వ తేదీలలో ఇక్కడ జరుగనున్న ప్రదేశ్ ఇస్కస్ మహాసభకు సన్నాహాలు చురుకుగా జరుగుతున్నాయి.

ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ రమణం శ్రీరాములు, స్థానిక ఇస్కస్ నాయకులు శ్రీయుతులు నార్ని కేదారేశ్వరుడు, డాక్టర్ తోలేటి కనకరాజు, బేరం, రామస్వాములు ముళ్ళపూడి సూర్యనారాయణ, వరదా బ్రహ్మానందం చొల్లంగి సుబ్బారావు, కొయ్య అప్పారావు, అన్నం సుబ్బారావు, తాలుగుబప్పాజీలు రెండు దళాలుగా ఏర్పడి మహాసభకు అవసరమయిన విరాళాలను సేకరిస్తున్నారు.

ఇప్పటివరకు ఈ క్రింది విధంగా విరాళాలు సేకరింపబడ్డాయి. శ్రీ మన్నే నాగభూషణం రు. 116 లు. శ్రీ మణిలాల్ హరిజీవన్ రు. 116 లు శ్రీ మద్ది సాంబయ్య రు.58. శ్రీ పంతం సత్యనారాయణ రు. 58. శ్రీయుతులు మల్లంపాటి కొండయ్య, కందుల సూర్యారావులు రు. 58. శ్రీ నెక్కంటి వెంకటరావు రు. 58. శ్రీ కరటూరి రామదాసు రు 116. శ్రీ మూదిరెడ్డి బంగారం రు 116.

నవంబర్ 30 సోవియట్ సాంస్కృతిక శాఖాధిపతి రాక

విజయవాడ, నవంబర్ 26

ప్రదేశ్ ఇస్కస్ మహాసభలలో పాల్గొనేందుకు సోవియట్ సాంస్కృతిక శాఖాధిపతి డాక్టర్ వి. ఐ. దానిలోవ్ 30 వ తేదీన విజయవాడకు వచ్చి, రేపటి రాజమండ్రి బయలుదేరి పోతారు

డాక్టర్ దానిలోవ్‌తో పాటు సాంస్కృతిక శాఖ సహోదర అధినేత శ్రీమతి డాక్టర్ నిరీనా కూడ ప్రదేశ్ ఇస్కస్‌లో పాల్గొనేందుకు వస్తారు.

పరంగల్ సర్వసభ్య సమావేశం

వరంగల్, నవంబర్ 26

వరంగల్ పట్టణ ఇస్కస్ సర్వసభ్య సమావేశం ఈ నెల 24 వ తేదీన శ్రీ గోపయ్య అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో పట్టణ ఇస్కస్ శాఖ కార్యదర్శి, శ్రీ జి. ఉప్పాలయ్య ఇస్కస్ కార్యక్రమాలను గురించి నివేదికను ఇచ్చి, భవిష్యత్ కార్యక్రమం గురించి వివరించారు.

ఇస్కస్ ప్రాముఖ్యతను గురించి శ్రీయుతులు యం. కృష్ణమూర్తి వి. రంగారావు, యం. కాళిదాసు, వంద్రి ప్రసాదరావు యస్. వెంకట రామిరెడ్డిలు వివరించారు.

తరువాత ఈ క్రింది సభ్యులతో మూడవ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పాముల వర్తి సదాశివరావు (అధ్యక్షులు), వెంకటస్వామి రెడ్డి (ఉపాధ్యక్షులు). జి. ఉప్పాలయ్య (ప్రధాన కార్యదర్శి). శ్రీ యల్. గోపయ్య (సహాయ కార్యదర్శి) విల్లా నారాయణ (కోశాధికారి)

బొగ్గు ఆధారంగా

రామగుండం, కోబ్రాలలో ఎరువుల ఫ్యాక్టరీలు

న్యూఢిల్లీ, నవంబరు 26

మధ్యప్రదేశ్‌లోని కోబ్రా, ఆంధ్రలో రామగుండంవద్ద బొగ్గు ఆధారంగా పబ్లిక్ రంగంలో ఎరువుల ఫ్యాక్టరీలను త్వరలో నెలకొల్పాలని ప్రభుత్వం ఆదుర్దా పడుతున్నదని రాజ్యసభలో పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ రఘు రామయ్య నేడు చెప్పారు.

ఆర్థిక, సాంకేతిక సమస్యల పరిశీలనగా దాన్యం జరుగుతున్నదని అన్నారు.

అమెరికా కంట్రాక్టరే అక్కడ పనిచేయాలని అంతర్జాతీయ అభివృద్ధి వ్యవహారాలకు సంబంధించిన ఒక అమెరికాసంస్థ పట్టుబట్టిన కారణంగా ట్రాంబే ఎరువుల ఫ్యాక్టరీ విస్తరణ ఆలస్యం అయినదా? అన్న చిత్తనాసు ప్రశ్నకు ఆయన సమాధానంగా పై విషయం చెప్పారు.

400 మంది సెకండరీ టీచర్ల సత్యాగ్రహం

ఉత్తర ప్రదేశ్ సచివాలయం ఎదుట

లక్నో, నవంబరు 25

ఈరోజు ఉదయం యు. పి. సచివాలయం గేట్లవద్ద 400మంది సెకండరీ స్కూలు ఉపాధ్యాయులు సత్యాగ్రహం ప్రారంభించారు. 19 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

కొఠారి కమిషన్ సిఫార్సులు అమలు పరచాలనీ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతోపాటు కడుపుభత్యం యివ్వాలనీ మేనేజర్ల ద్వారా గాక ట్రెజరీ ద్వారా జీతాలు యిప్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే యీ సత్యాగ్రహం నవంబరు 30 వరకు సాగుతుంది.

ప్రతి రోజూ 500 మంది ఉపాధ్యాయులు వరుసగా యీ సత్యాగ్రహాన్ని నిర్వహిస్తారు.

ఈ రోజు సత్యాగ్రహంలో మీర్జాపూర్, జౌనపూర్, ఘాజీపూర్ దారియా, హమీర్‌పూర్, బాందా, ఝాన్సీ, అజమ్‌ఘర్ జిల్లాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైద్రాబాద్ కార్మిక నాయకులు

మీర్జాసుఫీ నిరశనం ప్రారంభం

హైద్రాబాద్, నవంబరు 26

హైద్రాబాద్ సిటీట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ మీర్జాసుఫీ నిన్న (25వ తేదీ) సాయంత్రంనుండి కార్మిక శాఖ మంత్రి ఇంటిముందు నిరాహార దీక్షను ప్రారంభించారు.

సిటీట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ కార్యవర్గ నిరయం మేరకు వజీర్‌సుల్తాన్ కంపెనీ కార్మిక యూనియన్ రహస్య ఎన్నికల తేదీని వెంటనే ప్రకటించాలని కోరుతూ ఈ నిరహార దీక్షను ప్రారంభించారు.

ఓటింగ్ తేదీని వెంటనే ప్రకటించాలని కోరుతూ ఈనెల 17 వ తేదీన వజీర్‌సుల్తాన్ టోబాకో కంపెనీ కార్మికులు ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డి అధ్యర్యాన ప్రదర్శన జరిపి కార్మికశాఖ మంత్రికి మెమోరాండం ఇచ్చిన విషయం పాఠకులకు విదితమే.

అయినప్పటికి ప్రభుత్వం ఇప్పటి వరకు ఎన్నిక తేదీని ప్రకటించలేదు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ కాస్య ఎత్తుగడల వలన పరిస్థితి మరింత విషమంగా తయారయ్యే ప్రమాదం వున్నది. ఇప్పటికే బి. ఎన్. టి. యు. సి. గ్రూపుకు చెందిన వారు పెద్ద ఎత్తున్నగూండా ఎత్తుకులనుఅవలంబిస్తున్నారు.

కో ఆపరేటివ్ బ్యాంకుల బకాయిల నిలుపుకు డిమాండ్

శాసనసభలో సహకార మంత్రి తిరస్కృతి

హైదరాబాదు, నవంబరు 26

రాష్ట్రంలో తీవ్రమైన అనావృష్టి పరిస్థితుల దృష్ట్యా సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకులు వసూలు చేసే బకాయిలను ఈ మేదాదికి నిలుపుదల చేయవలసిందిగా నేటి శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు చేసిన డిమాండును రాష్ట్ర సహకార మంత్రి శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి తోసివేశారు.

అనావృష్టికి గురైన ప్రాంతాలలో స్వల్పకాలిక రుణాలను దీర్ఘకాలిక రుణాలుగా మార్చేవిషయాన్ని పరిశీలించడానికి రిజర్వుబ్యాంకు అంగీకరించిందని శ్రీ విజయ భాస్కరరెడ్డి తెలిపారు.

ట్రాక్టర్ల తయారీ ఫ్యాక్టరీ అవసరం

ట్రాక్టర్లను తయారుచేసే ఒక ఫ్యాక్టరీని ఆంధ్రదేశంలో పెట్టాల్సిన అవశ్యకత ఉన్నదని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం బన్పించాలనే అభిప్రాయంతో వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేటి ప్రశ్నోత్తరాల సమయంలో అంగీకరించారు. ఈ పని యాన్ని కేంద్రానికి వదిలేయడం జరిగిందని ఆయన అన్నారు.

జనగాం సహకార సొసైటీపై దర్యాప్తు

జనగాం సహకార మార్కెటింగ్ సొసైటీ వ్యవహారాలపై దర్యాప్తుజరిపిస్తున్నామని నేటి శాసనసభలో శ్రీమతి విమలాదేవి ప్రశ్నకు సహకారమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి సమాధానం చెప్పారు.

సొసైటీ మాజీ అధ్యక్షులు రు. 18,771 లను అనవసరంగా సొసైటీనుంచి డ్రా చేశారని, అతనిపై క్రిమినల్ కర్య తీసుకొనే సమస్యను కలెక్టరు పరిశీలించు తున్నారని అన్నారు.

సీల్డు టెండర్లు

Roc No. 298/68. Dated, 23—11—68

కృష్ణాజిల్లా- దివి తాలూకా, లక్ష్మీపురం గ్రామ పంచాయతీ ఏరియాలో ఉపయోగించుకొనే నిమిత్తం యీ క్రింద సుదహరించిన సైజులలో ఆ

ఖమ్మం జిల్లాలో ఆరోగ్య కేంద్రాల దుస్థితి

ఖమ్మం, నవంబరు 26

ఖమ్మం జిల్లాలో 13 ఆరోగ్య కేంద్రాలు పంచాయతీ సమితులద్వారా నడుపబడుతున్నవి. ఇవిగాక యింకా 2, 3 కేంద్రాలను నూతనంగా తెరవాలనే సంకల్పం వున్నట్టుగా తెలుస్తున్నది. ప్రజలకు వైద్య సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి ఆరోగ్యకేంద్రాలు నడపడం ఎంతో ముదావహం. కాని ఏఆశయంకోసమైతే వీటిని స్థాపించారో అది ప్రజలకు అంతగా ఉపయోగపడటం లేదనుటలో సందేహంలేదు.

ఒక్కొక్క కేంద్రంలోవున్న డాక్టర్లు మరియు ఇతర సిబ్బందికి 2 నుంచి 3 వేల రూపాయల దాకా ప్రతినెలా జీతాల క్రింద ఖర్చవుతూ, మొత్తంపైన నెలకు 40 వేల రూపాయలు ముడుతున్నవి. కాని వాటిలో మందులు మాత్రం సరిగా వుండని ఫలితంగా ప్రజలకేమాత్రం ఉపయోగపడక ఇదంతా దండుగమారి ఖర్చు అనిపిస్తున్నది.

ఒక్కొక్క ఆస్పత్రిలో మందులు లేవని డాక్టర్లువాస్తున్నప్పటికీ జిల్లామెడికల్ ఆఫీసులోఇవ్వడంలేదని, సమితివారుచి. డి వో.లు శ్రద్ధతీసుకోవడం లేదని మెడికల్ డిపార్టుమెంటువారు చెప్పడం పరిపాటైపోయింది. దీనిమూలాన నెలల తరబడి మందులులేక ఆస్పత్రులు మూతపడేస్థితి ఏర్పడింది.

నెల్లూరు పింగాణీ కార్మికులకు నష్ట పరిహారం పంపకం

కమ్యూనిస్టుపార్టీకి విరాళం

నెల్లూరు, నవంబరు 26

గుంటూరు లేబరుకోర్టు యిచ్చిన తీర్పు ప్రకారం. నెల్లూరు పింగాణీ ఫ్యాక్టరీ యజమానులు కార్మికులకు యివ్వవలసిన మొత్తంలో నెల్లూరు లేబరు ఆఫీసరుద్వారా నవంబరు 20 వ తేదీన 20 మంది కార్మికులకు రు. 1000 లు పంపకం చేశారు. ఈ విధంగా ఇప్పటికి రు. 24000 లు యిచ్చారు. ఇంకా రు 4000 లు యివ్వవలసి వున్నది. నవంబరు 20 న ఈ డబ్బు పంపకం జరిగినప్పుడు, ఆ కార్మికులు రు. 40 లు కమ్యూనిస్టుపార్టీ నిధికి విరాళ మిచ్చారు.

నెల్లూరు స్టోనుహౌసుపేట శాఖ సమావేశం

నెల్లూరుటవునుస్టోనుహౌసుపేటకమ్యూనిస్టు శాఖసమావేశంనవంబరు20నరాత్రి శ్రీ శిఠాళం కృష్ణయ్య యింటివద్ద జరిగింది. శ్రీ షేడా సుబ్బులు అధ్యక్షత వహించారు. శాఖ సమావేశానికి 12 మంది సభ్యులు హాజరైనారు. ఈ సమావేశంలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య, కమ్యూనిస్టు ఉద్యమంలో చీలిక యేర్పడిన నాటి నుండి నేటివరకు జరిగిన పరిణామాలు, భారత కమ్యూనిస్టుపార్టీ వంధా సరిఅయిన దని రోజు రోజుకూ ఎలా బుజువవుతున్నదీ వివరించారు. పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ, రాజకీయ పాఠశాల గురించి శాఖ కార్యదర్శి శ్రీ శిఠాళం కృష్ణయ్య మాట్లాడారు.

విజయనగరంవద్ద రిక్షా డ్రైవర్ హత్య

ఒకని అరెస్టు

విజయనగరం, నవంబరు 26

విజయనగరాని సమీపం కుష్టురోగుల ఆసుపత్రి సమీపంలో నవంబరు 16 వ తేదీ రాత్రి హత్యచేయబడిన రిక్షా డ్రైవరు శవం అతని రిక్షాలోనే కనుగొనబడినది అదేరాత్రి విజయనగరం జి. కె. ఎం.స్టోర్సుప్రక్కనేవున్న ఒకప్రాంతీయాషాపులో శ్రీ అనుగ్రహం అనే వైద్యుడు ప్రాంతీత్రాగి ఇదే ఈ రిక్షాడ్రైవరు (తోటపాలెం కాపురస్తుడని అంటున్నారు). రిక్షాలో వెళ్లినారని అనేకమంది ప్రజలు అనుకుంటున్నారు.

మరునాడు రిక్షా డ్రైవరు. తన రిక్షాలోనే మరణించి వుండగా చూసిన ప్రజలు ఇది శ్రీ సంబంధమైన తగాయిదాలో ఈ సంఘటన జరిగి ఉండవచ్చునని అనుకుంటున్నారు. అందువలననే శ్రీ అనుగ్రహంఅనేవైద్యునిపీమిలిపోలీసు(విజయనగరం పరిహద్దు పీమి తాలూకా ఏరియాలో యీ శవం రిక్షాలో వున్నది) వారు అరెస్టుచేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో యింకా అనేకమంది ముద్దాయిలు బైటనుచవలసి వున్నదని అప్పుడుగాని అసలు విషయం తెలియదని ప్రజలు అంటున్నారు.

విజయనగరంలో గ్రంథాలయ వారోత్సవం

విజయనగరం స్థానికగ్రంథాలయం వారి ఆధ్వర్యాన నవంబరు 20 న మహారాజావారి కోటలో గ్రంథాలయవారోత్సవం సందర్భంగా మున్సిపల్‌చైర్మన్ శ్రీ అప్పసాని అప్పన్న దొర అధ్యక్షతను సభజరిగింది.

అధ్యక్షులు శ్రీ అప్పన్నదొర మాట్లాడుతూ విజయనగరంలో యల్. యల్. ఎ. వారి ఆధ్వర్యంలో దాలలగ్రంథాలయం నెలకొల్పాలని అన్నారు.

జిల్లా గ్రంథాలయ సంఘం కార్యదర్శి శ్రీ జయంతిరామలక్ష్మణమూర్తి నివేదికను సమర్పించినారు.

మహారాజా ట్రైనింగు కళాశాల అధ్యక్షులు శ్రీ వి. సూర్యారావు మాట్లాడుతూ గ్రంథపఠనంలో పోటీలు ఏర్పాటు చేయడం ద్వారా అభిరుచి కలిగించాలన్నారు.

మహారాజా కళాశాల ఉపాధ్యక్షులు శ్రీ వజ్జల లింగమూర్తి మాట్లాడుతూ ఆర్థిక. రాజకీయ విప్లవానికి ముందు మానసిక విప్లవం రావాలనీ అందులో గ్రంథాలయాలకు ఎక్కువప్రాధాన్యత ఉందని నిరక్షరాస్యత నిర్మూలించడం వయోజనవిద్యా వ్యాప్తి, ఉన్నత భావసంపత్తిని పెంపొందచేసే గ్రంథ సౌకర్యం చెయ్యాలని చెప్పారు.

బంజరు పట్టాలకై వ్యవసాయ కార్మిక వర్గం డిమాండ్

గూడూరు తాలూకాలో

గూడూరు, నవంబరు 26

గూడూరు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన కేసవరం గ్రామంలోని బంజరు భూములను వ్యవసాయ కార్మికులకు పట్టాలివ్వమని గూడూరు వచ్చిన జిల్లా కలెక్టరువద్దకు రాయభారవర్గం వెళ్ళి కోరింది.

రాయభారవర్గానికి కలెక్టర్ సమాధానం చెబుతూ తాను సమస్యను పరిశీలించి తగు చర్యలు తీసుకోగలనని చెప్పారు. రాయభార వర్గంలో తాలూకా వ్యవసాయ కార్మికసంఘ నాయకులు శ్రీయుతులు చిట్టేటి వంగయ్య, సి. హెచ్. రమణయ్య పాల్గొన్నారు.

నెలబల్లి రెట్టపల్లి వ్యవసాయ కార్మికుల డిమాండ్

నెల్లూరుజిల్లా కోట గ్రామంలో నవంబరు 23 వ తేది జిల్లాకలెక్టరు క్యాంపుచేసిన సందర్భంలో గూడూరుతాలూకా నెలబల్లి రెట్టపల్లి గ్రామంలోయున్న 234 సర్వే నెంబరు అన్‌రిజర్వు ఫారెస్టు బంజరు భూమి 276 యకరములు వున్నదని సదరు భూమిని అనాదీనంగా మార్చి సదరు గ్రామంలో యున్న వ్యవసాయ, చేనేత, గిరిజన కార్మికులకు 150 కుటుంబాలకు మంజూరు చేయమని గూడూరు డివిజను వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ సి. హెచ్. రమణయ్య మెమోరాండం అందజేశారు.

జిల్లాకలెక్టరు జవాబిస్తూ, జిల్లాఫారెస్టు డిపార్టుమెంటువారితో సంప్రతించి న్యాయం కలిగిస్తామన్నారు.

వర్జీనియాలో 78 మంది బొగ్గుగని కార్మికుల మృతి

ఫార్మింగ్‌టన్ (వర్జీనియా), నవంబరు 25

గత బుధవారం బొగ్గుగనిలో కూరుకుపోయిన 78 మంది కార్మికుల జాడ యింతవరకు తెలియలేదు. వారికోసం కనీసారి టేవన్ బొగ్గుగని కంపెనీకి చెందిన రెండు రక్షక బృందాలు పరిశీలన జరుపుతున్నాయి.

బొగ్గునికి చెందిన వివిధ భాగాలలో సుమారు గంటసేపు వారు పరిశీలన జరిపారు. గనిలో ప్రేలుడు జరిగినట్లు కొంతసాక్ష్యం లభించినట్లు ఒక రక్షక బృందం తెలియజేసింది గనిలో కూరుకుపోయినవారి జాడ ఏబృందానికి తెలియలేదు. సుమారు 99 మంది పనివారు గనిలో పనిచేస్తుండగా, ప్రేలుడు సంభవించింది.

హుజూరాబాద్ తాలూకా శాఖా సమావేశాలు

హుజూరాబాద్, నవంబర్ 26

హుజూరాబాద్ తాలూకా. కన్నాపురం, కోరుకల్, కేశ్వాపురం, ధర్మారం కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశాలు ఇటీవల జరిగినవి.

ప్రతి సమావేశానికి పరిసర గ్రామాల నుండి కూడ సభ్యులు, సానుభూతిపరులు ఉత్సాహంతో పాల్గొన్నారు. జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ డా॥ వెంకట్రామారావు, శ్రీ డి. మల్లయ్య హాజరైనారు. పార్టీ కార్యక్రమం, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘ మోగా నిర్ణయాలు వివరింపబడినవి.

వ్యవసాయ కార్మికసంఘ నాయకులు శ్రీయుతులు వి. రాజమీరు, యన్. రత్నాచారిగార్లు అన్ని సమావేశాలలో పాల్గొన్నారు.

పెదనందిపాడు కాలేజి సారస్వత నాటక కళాసమితి ప్రారంభోత్సవం

పెదనందిపాడు, నవంబరు 26

గుంటూరుజిల్లా పెదనందిపాడు కాలేజీ "సారస్వత నాటక కళాసమితి" ప్రారంభోత్సవము శ్రీ ఆగర్లమూడి శివరామప్రసాద్ అధ్యక్షతన జరిగినది.

అనాదినుండి భారతదేశములో, పాశ్చాత్య దేశములలో కళలకుగల ప్రాధాన్యతను గురించి చీరాల. వి. ఆర్. యస్. అండ్ వై. ఆర్. యస్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి. జగదీశ్వరరావు ప్రసంగించారు. సారస్వతము యొక్క ప్రాధాన్యతను గూర్చి కాలేజీ కమిటీ అధ్యక్షులు శ్రీ యార్లగడ్డ రంగనాయకులు చౌదరి ప్రసంగించారు.

విద్యార్థులలో నైతిక ప్రమాణమును పెంపొందింపవలసిన అవశ్యకతను గూర్చి శ్రీ తేళ్ళ కృష్ణమ్మచౌదరి నొక్కి వక్కాణించినారు.

తొలుదొల్త కళాసమితి ఉపాధ్యక్షులు శ్రీ జె. రాధాకృష్ణమూర్తి స్వాగత వదనములు పలికారు. ఎథలిటిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ వై. శివరామకృష్ణయ్య వందన సమర్పణతో సభ జయప్రదముగా ముగిసినది. అనంతరము కళాశాల విద్యార్థులు నాటకము ప్రదర్శించారు.

సింహళ ప్రధాని భారత్ పర్యటన

న్యూఢిల్లీ, నవంబర్ 25

భారతదేశంలో 8 రోజులపాటు పర్యటించేందుకు సింహళ ప్రధాని డడ్లీసేనా నాయకే నవంబర్ 27 వ తేదీన ఇక్కడకు వస్తాడు.

ప్రధానమంత్రితో 28 వ తేదీ నుండి చర్చలు ప్రారంభిస్తారు. తన పర్యటన కాలంలో సేనానాయకే చండీఘర్, భోపాల్ లను కూడా సందర్శిస్తారు.

గవర్నర్ల సలహా సంఘానికి సింగ్ రాజీనామా

లక్నో, నవంబరు-25

ఉత్తర ప్రదేశ్ సంయుక్త సోషలిస్టుపార్టీ చైర్మన్ శ్రీ అర్జున్‌సింగ్ భదోరియా, గవర్నర్ల సలహాదారుల సంఘంనుండి రాజీనామా చేశారు.

ఆయన రెండు రోజులక్రితం తన రాజీనామా పత్రాన్ని డాక్టర్. గోపాల్‌రెడ్డికి పంపారు. హత్యలు, మానభంగాలు, అపహరణలు, ఘటనల పెరుగుదలపై పోలీసు అరాచకాలపై యీ కమిటీ విచారణలో విపలమైన కారణంగా యీ కమిటీలో కొనసాగుటకు నేను యిష్టపడలేదని రాజీనామా పత్రంలో శ్రీ భదోరియా తెలియజేశారు.

లఘు పరిశ్రమలకు కార్పొరేషన్ సహాయం

న్యూఢిల్లీ, నవంబరు 25

ప్రభుత్వ యాజమాన్యాని ఉన్న జాతీయ చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ గత 12 యేండ్లలోనూ దేశవ్యాపితంగా 7 వేల చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పడానికి తోడ్పడింది కార్పొరేషన్ అధ్యక్షులు నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

చిన్నచిన్న పారిశ్రామిక వేత్తలకు రు. 33 కోట్లు పెట్టుబడి విలువ గల యంత్రాలను వాయిదా పద్ధతిపై యిచ్చిందని ఆయన చెప్పారు.

చిన్నతరహా పరిశ్రమలు సాలీనా రు. 830 కోట్లు నిలువగల పారిశ్రామిక ఉత్పత్తులను యిస్తున్నాయని అన్నారు.

తిరువూరు బస్సు స్టాండు దుస్థితి

తిరువూరు, నవంబరు 26

తిరువూరులో ఆర్. టి. సి. వారు నూతనంగా బస్సుస్టాండు, డిపో నెలకొలిపి నేటికి అవు మానాలైనది. నేటివరకు ప్రయాణీకులకు యే మాత్రపు సౌకర్యాలు కలిగిందలేదు - ముఖ్యంగా స్త్రీలు సరియైన మరుగుదొడ్డి సౌకర్యంలేక అవస్థలు పడుతున్నారు. బస్సుస్టాండువద్ద ప్రయాణీకులు యెండకు వానకు తలదాచుకొనుటకు కార్పొరేషన్‌వారు నిర్మించాల్సిన షేడ్‌గాని తదితర ప్రవేటు వసతులుగాని లేక బాధపడవలసి వస్తుంది.

తిరువూరు డిపోలో 20 బస్సులుపైగా వున్నాయి యిదికాక తిరువూరు డిపోకు వచ్చివెళ్ళే ఇతరడిపోలబస్సులు (విజయవాడ, తెనాలి, భద్రాచలం, కొత్తగూడెం, గుడివాడ, ఏలూరు, బందరు) పది వరకు వుంటాయి. యీ బస్సుస్టాండులో రోజువారి ప్రయాణీకులసంఖ్య వెయ్యికిపైగా వుంటుంది, రోజువారి ఆదాయం సుమారు ఆరువేలు వరకు వుంటుంది.

ఇంత ప్రాముఖ్యం కలిగిన యీ బస్సుస్టాండులో లెట్రిన్, ప్రయాణీకుల షెడ్. మంచినీటివసతి కల్పించనే లేదు. ప్రయాణీకులఎడల కార్పొరేషన్‌వారి వుదాసీన వైఖరి వ్యక్తమవుతుంది. డిపో అవసరాలకు వేల ఖర్చులో పక్కాలెట్రిన్ నిర్మించి వున్నారు.

ప్రయాణీకులకు తడికలతో కట్టబడిన మరుగుదొడ్డివుంది. దానిలోనికి మానవమాత్రులు వేళ్ళలేరు.

వెంటనే బస్సుస్టాండులో ప్రయాణీకులకు తాత్కాలిక షెడ్‌నైనా నిర్మించాలి. పక్కాకక్కుసు కట్టేలోగా ప్రస్తుతం బస్సుస్టాండును ఆనుకొనివున్న డిపోలో రెండు భాగాలైనా స్త్రీలకు ప్రత్యేకించాలి. ప్రత్యేక స్కావెంజరును నియమించాలి. కార్పొరేషన్ అధికారులు వెంటనే యీ సూచనలు అమలు పరచి ప్రయాణీకులకు సౌకర్యం కలిగించాలని కోరుతున్నాము.

తిరువూరులో గ్రంథాలయ వారోత్సవం

తిరువూరు లోకల్‌బైఅరరీ అథారిటీవారు యీనెల 14 వ తేదీనుండి 21 వరకు నెహ్రూ జన్మదిన సందర్భంలో గ్రంథాలయ వారోత్సవాలు జరిపారు.

యీ వారంరోజులు, నెహ్రూ జీవితం గ్రంథాలయాల అవశ్యకతనుగురించిన కృత్యక్రమాలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందినవారికి బహుమతిప్రదానం జరిగింది. 21 వ తేదీ రాత్రి గ్రంథాలయంవద్ద సినిమా ప్రదర్శన యేర్పాటుచేశారు.

దత్తప్పగూడెంలో బహిరంగసభ

రామన్నపేట, నవంబరు 26

నవంబరు 16 వ తారీఖు రామన్నపేట తాలూకా దత్తప్ప గూడెంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ కె. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను విశదంగా విమర్శించారు.

బహిరంగసభకు 2 వేలమంది ప్రజా సీకం హాజరైనారు. బహిరంగసభకు ముందు పెద్ద ప్రజా ప్రదర్శనం జరిగింది.

రామన్నపేట తాలూకా సమితి సమావేశం

రామన్నపేట తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం నవంబరు 15, 16 తారీఖుల్లో జరిగింది. సమావేశమునకు జిల్లా సమితి సహాయ కార్యదర్శి శ్రీ కె. రామచంద్రారెడ్డి హాజరైనారు.

పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ - ప్రజా సంఘాల నిర్మాణం - పార్టీ ప్రజా సంఘాల పత్రికలకు చందాలు చేర్పించడం-పైకార్యక్రమం నవంబరు 20 నుండి డిసెంబరు 4వ తారీఖులోపు సాగించాలని తీర్మానించారు.

తాలూకా స్థాయిలో ప్రజాసేవాదళ్ శిక్షణా శిబిరం మోత్కూరులో జరిపేందుకు నిర్ణయించారు. డిశంబరు 22 వ తేదీ శిక్షణా శిబిరం ప్రారంభమౌతుంది.

సభలు - సమావేశాలు

నెల్లూరు జిల్లా రైతు సంఘ కార్యవర్గ సమావేశం నెల్లూరులో నవంబరు 29 వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభమౌతుంది.

* * * *

వరంగల్ జిల్లా వరకాల తాలూకా రైతు సంఘ కార్యకర్తల సమావేశం డిసెంబరు 1 వ తేదీ లేపాక గ్రామంలో జరుగుతుంది.

"ఉత్తమ కవిత్వానికి కొలబద్ధలేదు"

కాకినాడ సభలో శ్రీ దాశరథి అభిభాషణ

కాకినాడ, నవంబరు 26

"ఉత్తమ కవిత్వానికి కొలతబద్ధలతో నిమిత్తంలేదు." అని స్థానిక కల్పనా సాహితీ ఆధ్వర్యాన జరిగిన సాహితీ సభలో శ్రీ దాశరథి పేర్కొన్నారు.

నవంబరు 18 వ తారీఖున జరిగిన ఈ సభకు శ్రీ సోమసుందర్ అధ్యక్షత వహించారు. శ్రీమతి నాయని కృష్ణకుమారి కూడా సభలో పాల్గొన్నారు.

ప్రఖ్యాత కవి శ్రీ దాశరథి ప్రసంగిస్తూ, ఉత్తమ కవిత్వానికి కొలతబద్ధలతో నిమిత్తంలేదు కొలతబద్ధల నిర్ధారణ జరిగే సరికే, కవిత్వం మరికొంత ముందుకుపోగా, యెంతో దూరం ప్రయాణిస్తుంది. అప్పటికే కొలతబద్ధలు విరుపయోగమే అవుతాయి. ఉత్తమ కవిత్వాన్ని నిర్ణయించేపని, బరువు కాపు. అంటూ తన దీర్ఘోపన్యాసాన్ని ముగించారు. అంతకు పూర్వం సభాధ్యక్షులు శ్రీ సోమసుందర్ శ్రీ దాశరథిని పరిచయం చేశారు.

మా తరం అభ్యుదయ కవులపై ఆంధ్ర కవితానూన సంప్రదాయానికి బద్ధశత్రువులు మనే ప్రచారముంది. అది వట్టి అవాదు మాత్రమే. మేము గత సాహిత్య సంప్రదాయాలన్నిటినీ భక్తి శ్రద్ధలతో అధ్యయనం చేస్తాం. అంతేగాని గత కాలపు ప్రేతాత్మలతో మా భావాత్మను అనుసంధింపం. గతానూన సంప్రదాయం మా తల్లివేరు. లోతుగా పాతుకున్న భూమి వంటిది. అంటూ సోమసుందరం ప్రసంగించారు.

శ్రీ దాశరథి తమ కృతులతో 'దీపాంగన' 'నీలిరవ్వ' 'వాగ్వజ్రం' దాశరథీ శతకం లోనివి, గాలిబ్ గీతాలు మున్నగు కవితలను హృద్యంగా గానం చేశారు.

శ్రీ మాడభూషి సత్యనారాయణ, కె.కోటీశ్వరరావు, పి. శ్యామసుందర్‌గార్ల ఆసక్తి దాయకమైన ప్రశ్నలతో సభ ముగిసినది.

ఓడరేవు కార్మికుల వేతన సంఘ ప్రథమ సమావేశం

బొంబాయి, నవంబరు 25

ఓడ రేవు కార్మికుల వేతనాలు నిర్ణయించేందుకు గాను కేంద్ర వేతన సంఘం గత రెండు రోజులుగా యిక్కడ సమావేశం జరుపుతోంది. దేశంలోని అన్ని ప్రధాన ఓడరేవుల్లో పనిచేసే రేవు కార్మికులకు చెల్లింపవలసిన కనీస వేతనాలను అధిక సంఖ్యాక సభ్యుల బలంతో యీ సంఘం నిర్ణయించింది.

వేతన నిర్ణయ సంఘానికి శ్రీ ఎల్. పి. దవే అధ్యక్షత వహించారు. యజమానుల ప్రతినిధులు అధిక సంఖ్యాకుల నిర్ణయాన్ని ఆమోదించలేదని తెలుస్తోంది.

అధిక సంఖ్యాకుల నిర్ణయం ప్రకారం ప్రస్తుతం అమల్లో ఉన్న రు. 11.80 ల మధ్యంతర నెలసరి సహాయంతో బాటు, వేతనంలో నెలసరి రు 20 - రు. 27 ల పెరుగుదల ఉంటుంది.

డిశంబరు 10 నుండి మూడు రోజుల పాటు బొంబాయిలో జరుగనున్న రెండవ సమావేశంలో జీతాల స్కేళ్ళను గురించి, అందుకు సంబంధించిన యితర విషయాలను గురించి చర్చిస్తారు.

పరిష్కారం కాని ఆహార సమస్య

కాంగ్రెసు వైఫల్యాలపై శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి విమర్శ

రామన్నపేట, నవంబరు 26

"21 సంవత్సరాల పరిపాలన తర్వాతకూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఆహార సమస్య పరిష్కరించలేక పోయింది. బంజరు భూములు పేదలు సాగుచేస్తే వారిని తొలగిస్తూవుంది. పైగా రైతాంగానికి కావలసిన ఎరువులు తదితరాలు అందజేయడంలేదు." అని నల్లగొండజిల్లా అత్మకూరులో జరిగిన బహిరంగసభలో ప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శి శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి విమర్శించారు.

నవంబరు 18 వ తారీఖున జరిగిన ఈ సభకు 4 వేలమంది ప్రజలు హాజరైనారు. బహిరంగసభకు ముందు వేయిమంది డప్పులు వాయిద్యాలతో ఊరేగింపు జరిపారు.

బహిరంగసభకు శ్రీ రేగటి నరసింహం అధ్యక్షత వహించారు.

ఆత్మకూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రవేశించిన జనసంఘ్ రాజకీయాల గురించి శ్రీ రామచంద్రారెడ్డి తన ఉపన్యాసంలో బట్టబయలుచేశారు.

శ్రీరామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ భూస్వాముల కొమ్ముకాస్తూ పేదరైతులకు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా కాంగ్రెసు ప్రభుత్వం ప్రవర్తిస్తున్న తీరుపై విశదంగా విమర్శ చేశారు.

నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీధర్మ భిక్షం మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలిక వచ్చిన తర్వాత నైజాం దుష్కృత్యాలకు మించి భూస్వాములు గ్రామాల్లో హింసా దర్యాలు సాగిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రణాళికపేరుతో పైకం దుర్వినియోగం చేయడం కాంగ్రెసుకుపరిపాటయి పోయిందని జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ రామచంద్రారెడ్డి ఈ సభలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ యాదగిరిరెడ్డి కూడా సభలో ప్రసంగించారు.

కుటుంబనియంత్రణలో పేద ప్రజల నెదుర్కొనే సమస్యలు

కుటుంబ నియంత్రణను గురించి రేడియోలో నిత్యమూ ప్రచారం జరుగుతూనే ఉంది. ఎవరికి వారే ఈ ప్రచారం ఎట్టెట్టుగా ఉందని అనుకోవటమూ జరుగుతోంది. పొరి కేరలేకాని నూర్విల్లో గింజలు లేవన్నట్లుగా వుంది ఈ ప్రచారం, మంత్రాలతో చింతకాయలు రాలవు. నినాదాలతో ప్రయోజనాలు సిద్ధించవు, ఒక పనిని సాధించాలంటే క్రియాశీల అవసరం. ఈ క్రియాశీలతే నేడు సర్వత్రా కొరవడింది.

మన దేశంలో కనీస సౌకర్యాలన్నింటికి దూరంగా బ్రతికేవారే ఈ కుటుంబ నియంత్రణా పథకాలకు కూడా దూరంగా వున్నారు. జీవితంలో హంగులన్ని ఉన్నవారు చాలా భాగం కుటుంబనియంత్రణను అమలు పరచుచుంటూనే ఉన్నారు. భోగభాగ్యాలు వల్ల నవుతాయనే దృష్టితో వీరు చాలా తొందర పడుతూనే ఉన్నారు.

ఎటొచ్చీ ఈ అవసరమంతా సామాన్యులకే. మనదేశంలోని గ్రామీణులు శ్రామికులు పారిశ్రామిక కార్మికులుగాని, వ్యవసాయక కార్మికులుగాని, తదితర క్రింది వర్గాలవారూ ఈ పథకంయొక్క ప్రయోజనాన్ని పొందలేక పోతున్నారు. వీరి అవిద్య, అజ్ఞానమూ, పేదతనమూ, మూఢనమ్మకాలూ ఇందుకు కారణం అనటంలో సందేహంలేదు.

పేదప్రజల స్థితి

గ్రామిక కుటుంబాలలో వయస్సు చెల్లిన స్త్రీ లెందరో పిల్లల్నికనటం మనం నిత్యమూ చూస్తుంటాం. గ్రామీణ ప్రాంతాలలో ఈ అవసరాన్ని స్త్రీలు చాలా భాగం అర్థం చేసికోవడం జరుగుతోంది. కాని దారు దానిని అమలుపరచే అవకాశాలు వారికి తక్కువ. పురుషులు తరచుగా ఆపరేషనుకు వ్యతిరేకంగా ఉన్నట్లు అనుభవంచెబుతోంది. స్త్రీలు ఆపరేషను చేయించుకోవాలంటే పల్లెలలో సౌకర్యంలేదు. పట్టణానికి పోవాలి. ఆర్థిక స్తోమతుకావాలి. అందుకు అందరూ అంగీకరించాలి. కుటుంబ సభ్యులు అందరందరూ కూడా కావాలి. ఇవి సామాన్య కుటుంబాలలో ఎందరికో అందుబాటులో లేకుండా ఉన్నాయి.

గ్రామిక కుటుంబాలలోనూ ఇదే జరుగుతోంది. పట్టణాలలో ఉన్నవారికి జనరల్ హాస్పటల్ సౌకర్యాలున్నా, మూఢ ఓర్వాసాలు రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితీ అడ్డొస్తున్నాయి. "మెహతరానీ! ఈ మాటైనా ఆపరేషన్ చేయించుకోరాదూ? అని గట్టిగా మందలిస్తే "ఏం చేయాలయ్యా" పుడుపుపోసుకున్న రోజే పనికిపోతా. నెమ్మదిగా - ఆపరేషన్ చేయించుపంటే కూర్చోవాలి కొన్నాళ్ళు. లంగా ఉండాలి, కదా? ఎక్కడ జరుగుతాందయ్యా" ఇదంతా అంటుంది, ఆమెకు అకాన్పు ఏడవది. ఆ పిల్లల దుస్థితి చెప్పేదికాదు. మీ భర్తనుగా చేయించుకోమనరాదా? అంటే మామగవాడు వినడయ్యా" అంటుంది.

అనేకమార్లు వీరు గర్భస్రావాలను ప్రయత్నించటమూ ప్రమాదకరమైన నాటు పద్ధతుల మూలంగా చావు బ్రతుకుల పాలవటమూ, చూస్తున్నాం, గ్రామీణ స్త్రీ లెందరో ప్రయత్నించి విఫలంకావటమూ వ్యయప్రయాసందురాసేవటమూ కూడా జరుగుతోంది. స్త్రీలు, పురుషులకన్నా కుటుంబనియంత్రణకు సుముఖంగానే ఉంటున్నారు.

అంటే పురుషులకు కూడా సంతాన నిరోధకం ఇష్టమే కానివారు ఆపరేషన్ చేయించుకోటానికి ఇష్టపడరు. ఈ సందర్భంలో రకరకాలైన భయాలున్నాయి. ఆపరేషన్ తరువాత ఆరోగ్యం క్షీణిస్తుందనీ చాలకాలం వరకూ పనిపాటలు చేసుకోలేరనీ ఇత్యాదులు ఈ భయాలను పోగొట్టటానికి సరియైన కృషి జరుగుటలేదనే చెప్పాలి.

దారిద్ర్య స్థితి

మరికొన్ని గ్రామీణ ప్రాంతాలలో (ఇవి చాలా వెనుకబడి వున్నవి) పాతకాలపు సాంప్రదాయాలూ మూఢనమ్మకాలూ కరుడుగట్టుక పోయాయి. ఇక్కడ వీరి ఆర్థిక దుస్థితి దయనీయమైనది. ఒక్క పూటకైనా కడుపునిండని వారెందరో ఉన్నారు, రోజుకి 50 నయాపైసల కూలితో జీవిస్తూ గంజికూడు కడుపునిండా దొరకని దుర్భర పరిస్థితులు కూడా ఉన్నాయి. వీరిని అవూరి షాపుకాండ్లు వ్యాపారస్తులు నిలువుదోపిడి చేస్తారు. వీరి వద్ద లైసెన్సులేకుండానే మందులు అమ్ముతారు. ఒకపందువిళ్ళను అమ్మి దానిఖరీదుకు రెట్లు రెండు వసూలు చేస్తారు. ఒక్కొక్కప్పుడు ఏమందు ఎందుకువాడాలో కొనేవారికి గాని అమ్మేవారికిగాని తెలియక అనేక ప్రమాద పరిస్థితులకు లోనవటం జరుగుతోంది. వడ్డీయిచ్చి వడ్డీలు గుంజుతారు షాపుకాండ్లు. ఇలాంటి స్థితిలో ఉన్నప్రజల అజ్ఞానాన్ని గురించి ఎన్నో కన్నీటి గాథలు వినటం జరుగుతోంది. వీరు గ్రామ సేవికలు చెప్పేనా హెల్తు విజిటర్సు చెప్పినా ఏవీ వినరు. పైగా వారిని చులకనగా చూస్తారు. సహజమైన రోగాలనుకూడా మందులంటూ బదులు అపసరాలను ఎక్కువగా సేవిస్తారు. వీరా ప్రమాద స్థితిలోఅందుబాటులో ఉన్న చికిత్సాలయాలపరిసికొనిపోయి రోదిస్తారు. ఇబాటవయీయ స్థితిలో వీరు జీవించటానికి కారణమైన దారిద్ర్యాన్ని తొలగించకుండా వీరిలో అక్షరాస్యతను ప్రయత్నించకుండా గ్రామసేవికలద్వారా ఆరోగ్య ప్రబోధంగాని, కుటుంబ నియంత్రణ ప్రచారంకాని సఫలం కాగలవా? గర్భస్రావాలను వట్టి నమ్మకం చేయటమనే ప్రశ్న చాలా అనర్థకరమైనదనటంలో ఎవరికీ సందేహం ఉండనక్కర్లా.

శ్రీమతి యలమంచిలి తాయారు

సహజప్రసవంకన్నా స్త్రీలకు ఈగర్భస్రావాలు మరింత దుర్బలతను దారితీస్తాయనే విషయం అనుభవంతో సోదరీ మణులు చెప్పుతున్నారు. పైగా వెంటనే మరల గర్భధారణ జరగటం తరచూ విద్యాధికులలోనే దిద్దకు సంవత్సరం వచ్చేసరికి మరొకదిద్ద కలగటం చూస్తున్నాం. అలాంటప్పుడు గర్భస్రావం వెంటనే మరల గర్భధారణతదుపరాతమరల స్త్రీకి చాలాకష్టమైన విషయం. ఇప్పటికూడా అనేకమంది అనేక సందర్భాలలో గర్భస్రావాలకొరకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. బహు మనం చెప్పుకొన్నట్లుగా సాధారణంగా ఈ సందర్భంలో నానా అగచాట్లు పడుతున్నారు. ప్రాణాలు కూడా పోగొట్టుకొంటున్నారు. ఒక్కొక్కప్పుడు ఎన్నివిధాల ప్రయత్నించినా గర్భం నిలిచే ఉన్న సంఘటనలుకూడా చాలా చూస్తున్నాం.

అందుకే కుటుంబనియంత్రణను స్త్రీకిగాని పురుషునికిగాని ఆపరేషను పద్ధతే సర్వదా ఉత్తమం. ఇతర ఏ నిరోధకసాధనములు అసంఖ్యాకమైన సామాన్యులకు అసాధ్యమైనవి. అపాయకరమైనవి. ఇటీవల పలుచోట్ల సంతాన నిరోధక ఆపరేషన్ల కేంద్రం

విశాలాంధ్ర

1968, నవంబరు 27 బుధవారం

నాటో కూటమి బెదిరింపులు

బ్రస్సెల్సులో సమావేశమైన నాటో యుద్ధ కూటమి దేశాల సమావేశం ప్రపంచ వుద్రిక్తత పెరగడానికి సోవియట్ యూనియనే కారణమంటూ నిందారోపణలు చేసింది. జెకోస్లోవేకియా ఘటనలను సాకుగా తీసుకుని సోషలిస్టు శిబిరాన్ని బెదిరించడానికి తయారయింది.

మధ్యధరా సముద్రంలో సోవియట్ నౌకాదళం వునికి ఆ ప్రాంతంలోవుద్రిక్తవాతావరణం ఏర్పడటానికి కారణమైనట్లుగా నాటో కూటమి హెచ్చరించింది. సామ్రాజ్యవాదుల వాదనలు ఎంత అసహ్యంగా వుంటాయో నిరూపించేందుకు ఈ హెచ్చరికయే చాలు!

ఏమంటే మధ్యధరా సముద్రంలో అమెరికన్ అరవ నౌకాదళం దశాబ్దంపైగా తిష్ఠవేసివుంది. సిరియా, జోర్డాన్, ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లపై ఒత్తిడి తెచ్చేందుకు, రాజకీయంగా జోక్యం కలిగించుకునేందుకు ఈ నౌకా బలాన్ని అమెరికా ప్రభుత్వం వినియోగించింది. ఇజ్రాయిల్ ప్రభుత్వానికి మద్దతుగావుండి పశ్చిమాసియాలో యుద్ధాగ్నిని రగిల్చిన సంగతిని విజ్ఞులు ఎన్నటికీ మరువ జాలరు.

నాలుగువేల మైళ్ళ దూరంలోవున్న అమెరికా ప్రభుత్వానికి, అట్లాంటిక్ మహా సముద్రం దాటి మధ్యధరా సముద్రంలోకి తన నౌకా దళాన్ని పంపవలసిన అవసరం ఏముంది? అమెరికా రక్షణకు మధ్యధరా సముద్రంలో అరవ నౌకాదళం గస్తీ అవసరం లేదుగదా! పశ్చిమార్ధ గోళంలోవున్న అమెరికాకు పశ్చిమాసియాలో తలదూర్చవలసిన అగత్య మేముంది? ప్రపంచ మంతటినీ చెప్పుచేతల్లో వుంచుకోవాలనే దుర్బుద్ధి మినహా మరో కారణం కన్పించదు.

అలాగే పసిఫిక్ మహా సముద్రందాటి చైనా సముద్రంలో ఏడవ నౌకా దళాన్ని గస్తీతిప్పాల్సిన అగత్యం అమెరికా ప్రభుత్వానికి ఏముంది? ఫార్మోజాలోని చియాంగ్ ముఠా ప్రభుత్వాన్ని కాపాడేందుకు, దూర ప్రాచ్యదేశాల్లో రాజకీయ జోక్యానికి, వియత్నాంలో మారణ హోమాన్ని సాగించేందుకే అమెరికన్ ఏడవ నౌకాదళం అవట తిష్టవేసిందని జగమంతా ఎరిగినసంగతే!

వాస్తవ మిలావుండగా మధ్యధరా సముద్రంలో సోవియట్ నౌకాదళం వల్ల ప్రపంచ వుద్రిక్తత పెరిగినట్లుగా నాటోకూటమి ఆరోపించడం సబబు కాదు.

సోవియట్ యూనియన్ తూర్పు యూరపులోనూ పశ్చిమాసియాలోనూ విస్తరించి పుండుటేగాక నల్ల సముద్ర రాజ్యాలలో ఒకటి. నల్లసముద్ర ప్రాంతంలోని రాజ్యాలన్నిటికీ డార్డినెల్స్ జలసంధి ద్వారా మధ్యధరా సముద్రంలో నుంచే మహా సముద్రాల్లోకి, ప్రపంచ నౌకామార్గాల్లోకి ప్రవేశం లభించుతుంది అందుచేత మధ్యధరా సముద్ర ప్రాంతంలో శాంతిని కాపాడటం, అమెరికన్ల దుష్ట పన్నాగాలను అరికట్టడం సోవియట్ యూనియన్ భద్రతకు అత్యంతావశ్యకం.

అంతేగాక ఇజ్రాయిల్ అరబ్‌దేశాలపై జరిపిన దురాక్రమణ మెరుపు యుద్ధంలో అమెరికన్ అరవ నౌకా దళం దుష్టపాత్ర వహించింది. దాని రాడార్ యంత్రాల సాలెగూడు చాటున ఇజ్రాయిల్ దురాక్రమణదారులు అరబ్‌దేశాలను మోసం చేశారు. అలాంటి దుష్ట పథకాలకు ముస్తుందు ఆస్కారం లేకుండా చేసేందుకు మధ్యధరా సముద్రంలో సోవియట్ నౌకాదళం గస్తీ అవసరమయింది.

లోగడ రెండు ప్రపంచ యుద్ధాలకు కారకులైన పశ్చిమ జర్మన్ యుద్ధోన్మాదులకు ఆటం ఆయుధాలను సప్లయి చేసేందుకు మరోవైపున నాటో కూటమి తయారవుతోంది. అలాగే టర్కీ ద్వారా పాకిస్తాన్‌కు టాంకులు వగైరా మారణాయుధాలను సప్లయి చేస్తున్నది. ఇలాంటి చర్యలవల్లనే యూరపులోనూ, ఆసియాలోనూ ఇరుగు పొరుగు దేశాల మధ్య వుద్రిక్తత పెరుగుతోంది.

అందుచేత అట్లాంటిక్ యుద్ధ కూటమి దేశాలే ప్రపంచ శాంతికి అరిష్టదాయకమైనచర్యలన్నిటికి బాధ్యులనడంలో ఎలాంటి సందేహంలేదు. కాబట్టి ప్రపంచ వుద్రిక్తతకు, యుద్ధోన్మాద ప్రకటనలకు మూలకారణమైన నాటోకూటమి నంగనాచి పలె సోవియట్‌పై చేస్తున్న ఆరోపణలను ఎవరూ విశ్వసించరు.

మున్సిపల్ టీచర్ల ప్రమోషన్ల ఉత్తర్వు

విశదీకరిస్తూ, రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ సంఘనాయకుడు శ్రీ కె. నాగముని ప్రకటన

కడప, నవంబరు 26

మున్సిపల్ స్కూళ్ళలో పనిచేసే ప్రాథమికోపాధ్యాయులు అర్హత కల్గివున్నప్పుడు మున్సిపల్ హైస్కూళ్ళలో కలగే ఖాళీలు భర్తీచేయుటకు అర్హులని బయటివారి నెవ్వరినీ నేరుగా తీసుకోకూడదని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుచేసినట్లు రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ సంఘ నాయకుడు శ్రీ కె. నాగముని ఒక ప్రకటనలో తెలిపారు.

మున్సిపల్ హైస్కూళ్ళలో పెనంబర్కీగేమ మిగతా వారి ప్రమోషన్ విషయమై స్పష్ట టీచర్ల పోస్టులు కాళీ ఏర్పడినపుడు బయటి మైన ఉత్తర్వులు లేవు. ఈ సమస్యపై [illegible] ఒకరికి. ఎలిమెంటరీ స్కూలు శాసన మండలి సభ్యులు శ్రీ వి. విజయ [illegible] నుండి దీనిని రద్దుచేయాలన్న పరిమిత రామరాజుగారు ప్రముఖ్యంతో ఉత్తరా సాధ్యమాత్రమే వుండినది. (మిగిలిన 4 వ కాలంలో)

టీచర్ల పదవీ విరమణ వయస్సు

వైరుధ్యాలతో కూడివున్నదని శ్రీ విజయరామరాజు ప్రభృతుల ప్రకటన

కడప, నవంబరు 26

ఉపాధ్యాయుల పదవీవిరమణ వయస్సును 55 సంవత్సరాలకే పరిమితం చేస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు అసంబద్ధాలతోను, వైరుధ్యాలతోను నిండియున్నదని ఖండిస్తూ కడపజిల్లా ఉపాధ్యాయ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు వి. విజయరామరాజు, కె. నాగముని, కడపజిల్లా టీచర్సు గిల్డు సహాయ కార్యదర్శి శ్రీ పి. కృష్ణమూర్తి సంయుక్తంగా క్రింది ప్రకటన చేస్తున్నారు.

పదవీ విరమణ సమస్యపై ఆంధ్రప్రదేశ్‌లోని వేలాది ఉపాధ్యాయులు ఆదుర్దాతో ఎదురుచూచిన ప్రభుత్వ ఉత్తర్వు వచ్చింది. విద్యాశాఖనుండి జారీకాబడిన మెమోరాండం నెంబరు6573. H1/68 తేది 8-11-68 గల ఈ ఉత్తర్వు నిరాశను కల్గించడమేగాక, ప్రభుత్వంయొక్క హ్రస్వదృష్టిని స్పష్టపరచింది. హైకోర్టు తీర్పుద్వారా యేర్పడిన కొన్ని చిక్కులను అధిగమించి వైరుధ్యాలను తొలగిస్తుందని ఆశించినవారికి అశాభంగమే మిగిలింది. మొండిగా ప్రభుత్వంవ్యవహరించింది. అనుభవంవండిన ఉపాధ్యాయుల సర్వీసును ఉపయోగించుకొనకుండా తృణీకరించింది. ప్రభుత్వం యొక్క విజ్ఞత పూర్తిగా విఫలమైందని మేము గాఢంగా అభిప్రాయపడుతున్నాం.

ప్రస్తుతం ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు ప్రకారం 55 సంవత్సరాలు నిండినవారు రిటైర్డు చేయబడితే - 56 నుండి 60 సంవత్సరాల వయసు వరకు గలటీచర్లు సర్వీసులో వుండటం సంభవిస్తుంది. యిది విపరీతమైన వివక్షణనుప్రదర్శించడంతప్పవేరు కానేకాదు.

58 సంవత్సరాలవరకు సర్వీసు పొడిగింపు ఉత్తర్వు పొందినవారికి, 30-11-67 తేదీకి ముందు 55 సంవత్సరాలు నిండిన టీచర్లకు సర్వీసు పొడిగింపు విషయమై అధికారులు విధిగా పరిశీలించాలని ప్రభుత్వ ఉత్తర్వులో ఆదేశించినా - ఇది ఆచరణలో బాలారిష్టంగానే దారితీసి ఉపాధ్యాయులకు వ్యయ ప్రయాసలను కల్గిస్తుంది. ఆఫీసుల చుట్టూ టీచర్లు ప్రదక్షిణలు సాగించారి. అవసరమైతే ముడుపులు కూడా చెల్లించుకోవాలి. ఈ కర్మకాండ యేమీ లేకుండా ఒక డాక్టర్ సర్టిఫికెట్ దాఖలుచేస్తే పొడిగింపు ఉత్తర్వులు ఇవ్వాలని ఆదేశించియుంటే ఆఫీసులకూ పని ఒత్తిడి తగ్గియుండేది టీచర్లకూ బాధలు తప్పివుండేవి.

హైకోర్టు ద్వారా స్టే ఉత్తర్వు పొందియుండి కంటిన్యూ అవుతున్న టీచర్లకు - (30-11-67 తర్వాత 55 సంవత్సరాలు నిండినవారూ, 58 సంవత్సరాల వరకు పొడిగింపు ఉత్తర్వులు పొంది గడువు పూర్తి యైనవారూ ఇందులో వున్నారు,) వారు సర్వీలో వున్నకాలాన్ని పొడిగింపులోవున్నట్లు భావించి. ఆ పెన్షెంటనే తొలగించాలని ఈ ఉత్తర్వు నిర్దేశిస్తున్నది.

హైకోర్టు ఉత్తర్వు ధిక్కరించిన మేనేజ్‌మెంట్లు

వని చేసిన కాలానికి వీరికి జీతమైనా వస్తున్నందుకు సంతోషమే. కాని కొన్ని మేనేజిమెంట్లు హైకోర్టు స్టేలో వున్న టీచర్లను సైతం నిరంకుశంగా తొలగించి వేశాయి. ఆ కారణం వలన వీరికి కంటిన్యూ అవుతున్నవారివలె జీతాలు కూడా రావు. నిరంకుశంగా - అహంకార పూరితంగా హైకోర్టు ఉత్తర్వును ధిక్కరించి, టీచర్లను తొలగించిన నేరం మేనేజిమెంట్లుచేస్తే - దాని ఫలితం టీచర్లు అనుభవించారు. యిందుకు పరిష్కార మార్గమేదీ ఈ ఉత్తర్వు సూచించలేదు.

ఎయిడెడ్ టీచర్ల సర్వీసు పొడిగింపు సమస్య అయా మేనేజిమెంట్ల దయాదాక్షిణ్యాలకు వదలడం. ఉపాధ్యాయులను మేనేజిమెంట్లు పాదాక్రాంతం చేయడమే అవుతుంది. హైకోర్టు తీర్పులో గల ఈఅంశాలపై ప్రభుత్వం పుల్‌బెంచికి అప్పీలు చేయడం అవశ్య కర్తవ్యమని డిమాండ్ చేస్తున్నాం.

ప్రభుత్వం ప్రస్తుతం జారీచేసిన ఉత్తర్వు మరు ఆదేశం వచ్చేవరకు మాత్రమే అమలు జరుపాలని స్పష్టపరచింది. అందువల్ల ఉపాధ్యాయుల పదవీ విరమణ వయసును, కొఠారి కమిషన్ సిఫారసు చేసినమేరకు 60 సంవత్సరాలుగా నిర్ణయించడానికి ఇప్పటికీ అవకాశం మిగిలేవుంది.

ఎలిమెంటరీ సెకండరీ పాఠశాలల్లో విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తిని తగ్గించుట ద్వారా యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్గించవచ్చు. అనుభవం గడించినవారి సర్వీసునూ, మరికొన్ని సంవత్సరాలు తీసుకోవచ్చు. ఇందులో ఒకరి ప్రయోజనాలను మరొకరు హరించే సమస్యేలేదు. ఆ విధంగా ఈ సమస్యను చిత్రించకుండా ఉపాధ్యాయుల పదవీ విరమణ వయసును 60 సంవత్సరాలుగా నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నాం.

చక్కెర మిల్లు యజమానుల వాదనకు నిరసన

తణుకు, నవంబరు 26

ప్రైవేట్ చక్కెర మిల్లు యజమానుల వాదనలను పూర్వపక్షం చేస్తూ - పశ్చిమ గోదావరిజిల్లా చెరకు ఉత్పత్తిదారుల సంఘం ఒక ప్రకటన చేసింది.

ప్రభేశ్ చెరకు ఉత్పత్తిదారుల మహాసభలో టన్ను చెరకుధర రు. 125 లు వుండాలని కోరింది.

దక్షిణ భారత చెరకు ఫ్యాక్టరీ యజమానులు మద్రాసులో సమావేశమై టన్ను రేటు రు. 80/- లు కన్నా ఎక్కువ ఇవ్వలేమని తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టన్ను రేటు రు. 100 లు నిర్ణయించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని సహకార చక్కెర ఫ్యాక్టరీలవారు టన్ను 1 కి రు. 100/- లు యిస్తూ ఖర్చులు కూడా ఇస్తున్నారు.

చెరకు వండించే రైతుకి ఇచ్చే రేటు విషయంలో ప్రైవేటు యజమానులు చూపుతున్న మొండివైఖరి వలన చెరకు సప్లయి బందు చేయబడింది.

వాస్తవంగా టన్ను 1 కి రు. 125- లు యిచ్చినప్పటికి నేటి మార్కెటులో వున్న పందుదార రేటునుబట్టి ఎంతమాత్రం సమర్థం రాదు. అయినప్పటికి సహకార ఫ్యాక్టరీలవారు ఇస్తున్న రేటు ఇచ్చుటకు నిరాకరిస్తున్న ప్రైవేటు ఫ్యాక్టరీలవారి వైఖరికి తీవ్ర నిరసన తెలుపుతూ పశ్చిమగోదావరిజిల్లా చెరకు ఉత్పత్తిదారుల సంఘం ఒక ప్రకటన విడుదల చేసింది.

సామర్లకోట చెరకు ఉత్పత్తిదారుల సభ

సామర్లకోటప్రాంత చెరకు ఉత్పత్తిదారుల సంఘ మహాజనసభ నవంబరు 19 వ తేదీ సామర్లకోటలో జరిగింది.

శ్రీ ఏలేటి పద్మరాజు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ వెన్నా సూర్యారావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి తీర్పు మేరకు రు 100 రేటు టన్ను చెరకుకు చెల్లించేంత వరకు ఫ్యాక్టరీకి చెరకు సప్లయి ఆపుచేయాలని తీర్మానించటం జరిగింది. సభకు వేయి మంది చెరకు రైతులు హాజరైనారు.

పాథెట్ లావో విజయ పరంపర

మూడింటరెండువంతుల భూభాగంవిముక్తి

హాంకాంగ్, నవంబరు 24

మూడింట రెండువంతులు లావోస్ భూభాగాన్ని, 50 శాతం జనాభాను విముక్తిచేసినట్లు పాథెట్‌లావో ప్రకటించింది.

ఈ ప్రకటనను ఉత్తర వియత్నాం వార్తాసంస్థ నేడు ప్రసారం చేసింది.

పాథెట్‌లావో రాజకీయ విభాగమైన నియోలావో హాక్‌సత్ యీ ప్రకటన యిచ్చింది.

లావోస్‌నుశాంతియుత, స్వతంత్ర, తటస్థ ప్రజాతంత్ర దేశంగా తయారు చెయ్యడమే తన లక్ష్యమని ప్రకటించింది.

లావోస్‌లోనివిముక్తిమండలంలో యిటీవల జరిగినమహాసభలోపాథెట్ లావో లక్ష్యాలుప్రకటించిందని యీ వార్తాసంస్థ తెలిపింది.

లావోస్‌ను కొత్తరహా వలస ప్రాంతంగా, సైనిక స్థావరంగా మార్చడానికి అమెరికా, వియంతియానే ప్రభుత్వ యంత్రాగాన్ని సైన్యాన్ని సాధనంగా ఉపయోగించుకొంటున్నదని విమర్శించింది.

అమెరికాను వియంతియానే ప్రభుత్వ యంత్రాంగాన్ని వ్యతిరేకించే అన్ని సంస్థలకు మత, రాజకీయ పార్టీలను ఐక్యం చేస్తుందని పాథెట్ లావో తెలిపింది.

(2 వ కాలం తరువాయి)

ప్రశ్నోత్తరాలు సాగించారు. శాసన మండలిలో ప్రశ్నలు వేశారు. పర్యవసానంగా ప్రభుత్వం జి.వో. యమ్. యస్. నెం, 1946 ది30-10-1968 గల ఉత్తర్వును జారీచేసింది.

మునిసిపల్ ప్రాథమిక పాఠశాలల్లో యోగ్యత సంపాదించుకున్న టీచర్లు వున్నపుడు మునిసిపల్ హైస్కూళ్ళకు ప్రమోషన్ ఇచ్చి తీరాలని బయటివారి నెవ్వరిని తీసుకోరాదని వివరించింది. ఒక్క సెకండరీ గ్రేడ్ పోస్టుకే గాక బి. ఇడి. తెలుగు. హిందీ పండితులు -గైర్ అన్ని పోస్టులను క్రింది యూనిట్ నుండే భర్తీచేయాలనీ, ఇక్కడ లభ్యం కానపుడు మాత్రమే బయటి వారిని తీసుకోవాలని ఆదేశించింది ఈ ఉత్తర్వులోని సౌకర్యాలను పొందేందుకు రాష్ట్ర వ్యాప్తంగాగల సంఘ కార్యకర్తలు కృషి చేయాలని కోరుతున్నాను.

చెరకు ఉత్పత్తిదారుల సభ

సాధారణ సభ్యులు శ్రీ పి. వెంకటరత్నం గారు ఉత్పత్తి అయిన చెరకు ధరకు సంబంధించి ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ తీర్మానం ప్రకారం టన్ను చెరకు ధర రు. 125 లు వుండాలని కోరింది. దక్షిణ భారత చెరకు ఫ్యాక్టరీ యజమానులు మద్రాసులో సమావేశమై టన్ను రేటు రు. 80/- లు కన్నా ఎక్కువ ఇవ్వలేమని తీర్మానించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టన్ను రేటు రు. 100 లు నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్‌లోని సహకార చక్కెర ఫ్యాక్టరీలవారు టన్ను 1 కి రు. 100/- లు యిస్తూ ఖర్చులు కూడా ఇస్తున్నారు. చెరకు వండించే రైతుకి ఇచ్చే రేటు విషయంలో ప్రైవేటు యజమానులు చూపుతున్న మొండివైఖరి వలన చెరకు సప్లయి బందు చేయబడింది. వాస్తవంగా టన్ను 1 కి రు. 125- లు యిచ్చినప్పటికి నేటి మార్కెటులో వున్న పందుదార రేటునుబట్టి ఎంతమాత్రం సమర్థం రాదు. అయినప్పటికి సహకార ఫ్యాక్టరీలవారు ఇస్తున్న రేటు ఇచ్చుటకు నిరాకరిస్తున్న ప్రైవేటు ఫ్యాక్టరీలవారి వైఖరికి తీవ్ర నిరసన తెలుపుతూ పశ్చిమగోదావరిజిల్లా చెరకు ఉత్పత్తిదారుల సంఘం ఒక ప్రకటన విడుదల చేసింది.

భారత్ - సోవియట్ మైత్రి పెంపుకు శ్రీ ఛార్ కృషి

శ్రీనగర్, నవంబరు 25

భారత్ - సోవియట్ మధ్య స్నేహాన్ని పెంపొందించేందుకు కృషిచేస్తానని సోవియట్ యూనియన్‌లోని భారత రాయబారి శ్రీ డి. పి. ఛార్ నేడిక్కడ అన్నారు.

అయనకు వీడ్కోలు సందర్భంగా కాశ్మీర్ ప్రెస్‌క్లబ్ ఏర్పాటుచేసిన విందులో శ్రీ ఛార్ పత్రికలవారితో మాట్లాడుతూ అంతర్జాతీయ రంగంలో ఏవైనా యిద్దరు గొప్ప మిత్రులంటూ వున్నారంటే, అవి భారత, సోవియట్ యూనియన్ మాత్రమేనని అన్నారు.

రాష్ట్ర మంత్రి మండలి నుండి శ్రీ ఛార్ రాజీనామాను గవర్నర్ అంగీకరించారు. శ్రీ ఛార్ రేపు ఢిల్లీ వెళతారు.

అయన ఢిల్లీలో 5 వారాలుండి, దారక్‌పోలోవిట్ సహాయంతో నెలకొల్పబడిన కొన్ని ప్రాజెక్టులను సందర్శించి, జనవరిలో తమ సూపర్ పదవిని స్వీకరించేందుకు మాస్కో వెళతారు.

పులివెందుల కాల్వ

రైతులపై అభివృద్ధి పన్ను విధింపు

తన నిరశనదీక్ష విరమణలో శ్రీ తిమ్మారెడ్డి ఆ ప్రస్తావ తీసుకురాలేదని శ్రీ రామకృష్ణారెడ్డి వివరణ

పులివెందుల, నవంబరు 26

నేను నిరాహారదీక్ష విరమించునపుడు పులివెందుల కాల్వ ఆయకట్టుదార్లు అభివృద్ధిపన్ను కట్టాలనే ప్రశస్తి మంత్రి శ్రీ తిమ్మారెడ్డి తీసుకురాలేదు. కాని నేడు ఆ షరతు విధించడం అక్రమం" అని పులివెందుల కాల్వకొరకు నిరాహారదీక్ష బూనిన శ్రీ రామకృష్ణారెడ్డి బలపసూరు బహిరంగసభలో పేర్కొన్నారు.

పులివెందుల తాలూకా బలపనూరులో నవంబరు 15వ తేదీ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది.

ఈ బహిరంగసభలో జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ శివరామరెడ్డి, జిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ చంద్రశేఖరరెడ్డి తదితరులు ప్రసంగించారు. సభకు దాదాపు 3వేలమందిప్రజానీకంహాజరైనారు.

రాయలసీమ కరువుకు మారుపేరయిపోయిందనీ. శ్రీ శివరామరెడ్డి తన ఉపన్యాసంలో పేర్కొన్నారు.

ఈ సందర్భంలో శ్రీ రామకృష్ణా రెడ్డి గారికి సన్మానం చేయబడింది.

శ్రీ రామకృష్ణా రెడ్డి ఈ సభలో ప్రసంగిస్తూ-కాలువపని ప్రారంభించేంతవరకు తన పోరాటం సాగిస్తానని పేర్కొన్నారు.

బహిరంగసభ అనంతరం- శ్రీ హుస్సేన్ దాబు దళంవారిచే బుర్రకథ చెప్పబడింది

వినుకొండనుండి తిరుపతికి బస్సు

వినుకొండ, నవంబరు 26

వినుకొండ నుండి తిరుపతికి, తురిచేడు, కనిగిరి, కందుకూరు, శింగరాయకొండ మీదుగా ట్రంక్‌రోడ్డుతో కలిపి తిరుపతి చేరునట్లుగా ఒక ఆర్. టి. సి. బస్సు నడుపుట చాలా అవసరము. దీనివలన వినుకొండ చుట్టుపట్ల గ్రామాలవారికి తిరుపతి ప్రయాణము సులభమగును. పై తెలిపిన రూట్‌లో ప్రయాణీకుల రద్దీ చాలా ఎక్కువగా ఉంది. ఈ రూట్ డిపార్టుమెంటువారు సర్వే చేసినట్లుగా తెలుస్తున్నది.

వినుకొండ నుండి నంద్యాల వరకూ రెండు ఆర్.టి.సి. బస్సులు నడుపుట అవసరం. వినుకొండ నుండి చీరాల పోవు ఆర్. టి. సి. బస్సును బాపట్ల వరకు పొడిగించి ఉదయం 7½ గంటలకు బయలుదేరునట్లుగా మార్చితే యింతకన్నా ఎక్కువ వసతిగా వుంటుంది

కనీసం కొత్తరూట్లు ఏర్పాటుచేస్తూహడావుడిగా యింకా పాతబస్సులతో సర్వీసులు నడుపుట వలన ప్రయాణీకులు చాలా బాధపడ వలసి వస్తున్నది.

గంపలగూడెం హెల్త్ సెంటర్ అధ్వాన్న పరిస్థితి

తిరువూరు, నవంబరు 26

గంపలగూడెం తిరువూరుకు పది మైళ్ళు వుంది. ఇక్కడవున్న ప్రైమరి హెల్త్ సెంటర్‌లో ఇద్దరు డాక్టర్లు ఇద్దరు హెల్త్ విజిటర్లు హెల్త్ అసిస్టెంట్సు ఇద్దరు వగైరా పదహారుమంది వున్నారు. ఒక జీపు ప్రైవరు నీటన్నిటికి నెలసరి మెయిన్‌టెన్స్ అరువేల రూపాయలకు పైగా ఖర్చు అవుతుంది.

యీ సిబ్బంది అంతా ప్రైమరి హెల్త్ సెంటరు కార్యక్రమాలు నిర్వహించుతూ వుంటారు. కుటుంబ నియంత్రణ చర్యోధరం చేస్తారు, గర్భవతులను పరీక్షించి సలహాలు యిస్తారు.

గర్భవతులకు కాన్పు ప్రమాదం సంభవిస్తే మందు మాకువుండదు. యిలానే అనువర్తికి వచ్చే యితరత్రా రోగులకు మందు మాకులు లేవు. డాక్టర్లు సంహాపై మందులు కొనితెచ్చుకోవడం, లేని వారు వెనుతిరిగిపోవటం జరుగుతుంది, 75 వేల రూపాయలు యేటా యీ సెంటరుకు వ్యయమవుతున్నా ప్రజల ప్రాణాలకు గ్యారంటీలేదు.

యీ సిబ్బందికితోడు తగు వైద్య సౌకర్యం కలిగించినప్పుడే ప్రయోజనముంటుంది.

గంపలగూడెం ఈ ప్రాంతములో కేంద్ర స్థానములోవుంది. మందులు సప్లయిచేసి యితర సౌకర్యాలు కలిగించిన ఎన్నో గ్రామాలకు వుపయోగంగా వుంటుంది. ఇద్దరిలో ఒక డాక్టరును వైద్యం నిమిత్తం ప్రత్యేకించాలి. ప్రభుత్వం దుబారా వ్యయం కట్టిపెట్టి రోగులకు యీ కేంద్రములో వైద్య సౌకర్యం కల్పించ వలసినదిగా ప్రజలు కోరుకుంటున్నారు.

వంధ్యాత్వంనివారించగలవా?

ఏ. కాజ్జాయా

వంధ్యత్వంలకి విత్తులు కలగకపోతే తప్పెవరిది? మానవజాతిలో వంధ్యత్వం స్త్రీపురుషులిరువురిలోనూ సమంగానేవుంటుంది. అయితే ఎవరిలో ఎక్కువగా వుంటుందన్నది ఆయా ప్రదేశాల్నిబట్టి వుంటుంది.

ఉదాహరణకి న్యూయార్క్‌లో ప్రతి ఒక వంధ్య స్త్రీకి ముగ్గురు వంధ్య పురుషులున్నారు. బ్రిటిస్‌లో 13 గ్గురు వంధ్య స్త్రీలకు ఏడుగురే వంధ్య పురుషులు.

మొట్టమొదట మగవాళ్ళలో వంధ్యత్వం గురించి తీసుకుందాం.

మగవాని వీర్యంలోని బీజకణాల సంఖ్యా, వాని చురుకుదనమూబట్టి అతనిలో సంతానోత్పాదక సామర్థ్యం పెంటుంది. ఆరోగ్యవంతుల శుక్రంలో 40 మిలియన్లకు పైగా బీజకణాలుంటాయి. అయితే కావలసినంది సంఖ్య ఒక్కటేకాదు. మరీ మందకొడిగా ఇబ్బుగావుండి అది సంతానోత్పత్తి చేయలేకపోవచ్చు. ఇంక వీర్యంలో అసలు బీజకణాలే లేకపోతే డాక్టరు చేయగలదేమీ వుండదు. సంతానోత్పత్తి చేయగల బీజకణాలు కొద్దిగా వున్నా మగవాడు పూర్తిగా నపుంసుడు వానక్కర్లేదు,

క్రోమోజోమ్సులోని అస్వస్థత ఫలితంగా వచ్చిన వంధ్యత్వాన్ని (స్త్రీపురుషులు ఉభయులలోనూ) నివారించేందుకు యింతవరకు మార్గం దొరకలేదు. నెప్పుగ్రంథుల పనిలో లోపంవల్లనే దీజాణువుల సంఖ్య తక్కువగా వుండడమూ, వానిలోని సుందరాంగకమూ కన్పిస్తుంది.

మగవాళ్ళ వంధ్యత్వాన్ని నరిశీలించే లేబరేటరీకి అధినాయకుడు ప్రొఫెసర్ బెగి యాష్విలీ చెప్పినదానినిబట్టి, పరీక్షించిన నూరుమంది వంధ్యపురుషుల్లోనూ ప్రతిఒక్కరిలోనూ అడ్రెనల్‌కార్టెక్స్‌సరిగావనిచెయ్యడం లేదు. 70 మందిలో థైరాయిడ్ గ్రంథికూడా సరిగ్గా పనిచేయడంలేదు. ఇది తెలియడంతో యీ బాధని నివారించే మార్గం దొరికింది. కాని, చికిత్స దీర్ఘకాలం జరగవలసి వుంటుంది.

దీర్ఘకాలచికిత్స

మొట్టమొదట అడ్రెనల్ కార్టెక్స్, థైరాయిడ్ గ్రంథులు మామూలుగా పనిచేసేలాగ చూడాలి. అటు తర్వాత జననేంద్రియాలకు చికిత్స చేయవలసివుంటుంది. 25 రోజుల చికిత్స, తర్వాత ఒక నెల విశ్రాంతి, మరల చికిత్స, ఇల్లా ఒకటిన్నర సంవత్సరాలపాటు జరగాలి.

ఈ చికిత్స ఫలితాలు ఉత్సాహకరంగానే కనిపించాయి. పూర్తిగా చికిత్స పొందిన 44 మంది మగవాళ్ళలో 28 మందికి అప్పుడే ఆరోగ్యవంతమయిన సంతానం కలిగింది.

ప్రొఫెసర్ బెగిమాష్విలీ, ఆయన సహనటులూ యిప్పుడు చికిత్సాకాలాన్ని తగ్గించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

ఇంక స్త్రీలలో అండకోశం సరిగా పని చేయకపోవడం, పల్లోపియన్ నాళాలలో నిరోధాలు ఏర్పడటంవలనా సాధారణంగా వంధ్యత్వం ఏర్పడుతుంది. వాటిని బాగు చేయవచ్చు.

సాధారణంగా స్త్రీలలోని వంధ్యత్వానికి అయిదింట నాలుగువంతులు పల్లోపియన్ నాళాలలో ఏర్పడే నిరోధాలే కారణం. అనేకానేక కారణాలచేత వాపు ఏర్పడి యీ నిరోధం కలుగుతుంది.

అయితే నిరోధానికి కారణం ఏయిదనా ఫలితం ఒక్కటే. అ పల్లోపియన్ నాళాల పరితాలుకలిగాయి. పల్లోపియన్‌నాళాలలో అవరోధాలు లేకుండాచేయడం చాలా చిక్కు సమస్య. ఔషధద్రావణాన్ని ఒత్తిడితో నాళంలోకి పంపడంద్వారా దీనికిచికిత్స చేస్తున్నారు.

ఈ పద్ధతిని యితర దేశాలలోనూ అనుసరిస్తున్నారు. అయితే తానే తయారు చేసుకొన్న ఒక పరికరాన్ని లేబరేటరీ పుపయోగిస్తూంది. ఇంజెక్షన్లతోపాటు హార్మోన్ల చికిత్సను కూడా సాగిస్తూంది. ఇటీవల కొన్ని పద్ధతులను మేలు జరపడం జరిగింది. దాని నుపయోగిస్తే చాలా మంచి ఫలితాలు కలిగాయి. సంపూర్ణంగా నివారణ అయిన వారి సంఖ్య 18 శాతం నుంచి 55.8 శాతానికి పెరిగింది.

ప్రపంచం మొత్తంమీది లెక్కలు చూస్తే మంచి అనువర్తుళ్ళలోకూడ పూర్తిగావంధ్యత్వం నివారింపబడిన వారి సంఖ్య 25-30 శాతం మాత్రమేనని తెలుస్తూంది. ఇంక అండాశయం సరిగ్గా పనిచేయకుండావున్న సందర్భాలలో రోగ నిదానమే చాలా కష్టం. రోగిని పరికింపడమే అయిదారు వారాలు పడుతుంది. హార్మోన్లతో తయారయిన మందులతో చికిత్స చేయాలి.

సాధారణంగా అందరికీ గుణం కనిపిస్తుంది. కాని, ఏడెనిమిది నెలలపాటు వారిని పరిశీలనలో వుంచాలి. ఏ. పి. ఎస్

గ్రంథాలయాలు అభివృద్ధిపరచవలసిన అవశ్యకత

బందరు సభలో ప్రసంగం

మచిలీపట్టణం, నవంబరు 25

కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ కేంద్ర గ్రంథాలయం జరుపుతున్న గ్రంథాలయవారోత్సవాలముగింపుసందర్భంలోజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వి. కోటేశ్వరరావు అధ్యక్షతనజరకసమావేశంజరిగింది శ్రీకలపాల సూర్యప్రకాశరావు స్వాగతం చెప్పారు. శాసన మండలి సభ్యుడు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు, గ్రంథాలయోద్యమ నిపుణుడు శ్రీ ఎస్. ఆర్. రంగనాథన్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీ యు. సుబ్రహ్మణ్యేశ్వరరావు అనే ఉపాధ్యాయుడు ఈ చిత్రాన్నిరచించారు. ఆంధ్ర దాతీయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. హెచ్. కుటుంబరావు గ్రంథాలయ శాఖలనుఅభివృద్ధిపరచవలసినఅవశ్యకతనుగూర్చి ప్రసంగించారు. వ్యాస, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ కుటుంబరావు బహుమతుల ప్రదానం జరిపారు.

శ్రీవి. చంద్రశేఖరరావువందనసమర్పణచేశారు

లేఖలు

ఖమ్మంలో రైలు గేటుల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు

ఆర్యా!

ఖమ్మంపట్టణం మధ్యలోనుంచి రైల్వే లైను వున్నది. పట్టణంలో ట్రాఫిక్ కోసం 3 రై

నాథ్‌పాయ్ ప్రతిపాదించిన

రాజ్యాంగచట్టం సవరణబిల్లుపై కాంగ్రెస్ సభ్యుల్లో విభేదాలు

న్యూఢిల్లీ, నవంబరు 25

రాజ్యాంగ చట్టంలోని ప్రాథమిక హక్కుల ప్రకరణాన్ని సవరించే హక్కు పార్లమెంటు. శ్రీ నాథ్‌పాయ ప్రవేశపెట్టిన రాజ్యాంగ చట్ట సవరణ బిలు విషయంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో విభేదాలేర్పడ్డాయి.

అయితే. యీ సమావేశంలో చర్చకు వచ్చే. యీ బిల్లు విషయంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గంలో వీరికలు ఏ మేరకు ఉన్నాయో స్పష్టంగా తెలియలేదు.

ప్రధాని ఇందిరాగాంధి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో యీ బిల్లుపై సంబంధించిన సమయ సందర్భాలను గురించి ఏకాభిప్రాయం కుదరలేదు. కార్యవర్గంలోను. సర్వసభ్య సమావేశంలోను యీ విషయమై మరికొంత చర్చ జరగాలని నిర్ణయించబడింది

న్యాయశాఖ మంత్రి శ్రీ గోవిందమీనన్ సంయుక్త కమిటీకి యీ బిల్లును సమర్పించిన సమయంలో ప్రభుత్వం ఎందుకు జాలపరిచిందో వివరించారు

రాజ్యాంగచట్టాన్ని రెండు దశాబ్దాలపాటు అమలు జరిపిన పార్లమెంటుకు. దాన్ని సవరించే హక్కున్నదన్న శ్రీ ఎస్. ఎన్. మిశ్రా వాదాన్ని శ్రీ మురార్జీ బలపరచారు. అయితే, కేశవానంద సంఘటనపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుదృష్ట్యా ప్రభుత్వం యీ సవరణకు మార్గాంతరాన్ని వెదకాలని శ్రీ మురార్జీ అన్నారు.

శ్రీమతులు సుచేతా కృపలానీ. తారదా ముఖర్జీ, తార కేశ్వరినిన్హా, సి. డి. పాండేలు రాజ్యాంగ చట్టం పవిత్రమైనదనీ, దాన్ని విక్కరించడం సరైనది కాదని వాదించారు.

ఈ బిల్లు ఒకానొక సూత్రానికి సంబంధించినది కాబట్టి, దీనిపై జరిగే ఓటింగులో తమ యిష్టం వచ్చినట్లు ఓటుచేసే హక్కు విప్పాలని చాలమంది సభ్యులు డిమాండ్ చేశారు.

శ్రీ దేవవ్రత బారువా మాత్రం బిల్లుకు తన పూర్తి ఆమోదాన్ని ప్రకటించారు.

రాజ్యాంగచట్ట ప్రవేశము న్యాయశాస్త్ర పేత్రలు రాజ్యాంగ చట్టాన్ని సవరించే హక్కు పార్లమెంటుకుందని అభిప్రాయపడుతున్నారని న్యాయశాఖ మంత్రి శ్రీ గోవిందమీనన్ చెప్పారు.

ఆర్థిక రంగంలో ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలకు ఆటంకం రాకూడదనుకుంటే గాను ప్రభుత్వం యీ బిల్లును బలపరచ తలపెట్టిందని శ్రీ గోవింద మీనన్ చెప్పారు.

గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు పార్లమెంటుకు 1967 ఫిబ్రవరి 27 వరకు గల రాజ్యాంగచట్ట సవరణ హక్కును తిరస్కరించిందనీ, యీ బిల్లు హక్కును పునరుద్ధరించబడలేదనీ శ్రీ యస్. ఎన్. మిశ్రా వివరించారు.

చైనా-పాక్‌లనుండి దాడుల ప్రమాదం

న్యూఢిల్లీ, నవంబరు 25

చైనా పాక్‌లు ఐక్యంగా మనపై దాడి చేసే అవకాశాలున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించిందని నేడు లోక్ సభలో రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

ఈ విషయంపై అరగంటసేపు జరిగిన చర్చలో శ్రీమతి సుశీలానయ్యర్‌కు సమాధానంగా ఆయన మన రక్షణ పాటవాన్ని అభివృద్ధిపరచటంలో ఈ ప్రమాదాన్ని దృష్టిలో పుంచుకున్నామని అన్నారు.

ఇటీవల పాక్ నాయకులు ఢాకాలో పెట్టిన పెల్లడిస్తున్న అభిప్రాయాలు కేవలం అంతరంగిక సమస్యలపై ప్రజలపగల అభిప్రాయాలను పెడత్రోవ పట్టించేందుకేనని ఆయన తెలిపారు.

సోమాలి అధ్యక్షునితో ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 25

ఉభయదేశాల సహకారం, అంతర్జాతీయ పరిస్థితిపై భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, సోమాలి అధ్యక్షుడు షెర్‌మార్కే నేడు 70 నిముషాలు నేపు చర్చించారు.

తొలుత వీరిరువురూ ప్రారంభమైన చర్చల్లో తరువాత కేంద్ర మంత్రులు శ్రీ భగత్, శ్రీ సురేంద్రపాల్‌సింగ్ వాల్గొన్నారు.

సోమాలికి యింకా అధ్యాపకులను, డాక్టర్లను ఎంపి విషయం సద్భావంతో పరిశీలిస్తామని శ్రీమతి గాంధి షెర్‌మార్కేకు హామీయిచ్చారు.

ఉభయదేశాల సంయుక్త ప్రకటన వచ్చే శనివారం విడుదల అవుతుంది.

ఆఫ్రికా ఖండము ఎదిస్థితులను వివరిస్తూ షెర్‌మార్కే తమ దేశం ఇరుగుపొరుగు దేశాలతో సమస్యలను శాంతియుత పద్ధతుల ద్వారా పరిష్కరించుకుంటున్నదని ఆయన చెప్పారు

భారత్-పాక్‌ల సమస్యలనుకూడా ప్రధాని వివరించారు.

తొలుత షేర్‌మార్కే ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని, కేంద్ర మంత్రి భగత్‌ను కలుసుకొన్నారు.

రేపు దేశంలో పర్యటించేందుకు ఆయన బయలుదేరుతారు.

బొంబాయికి నేపాల్ రాజ దంపతుల రాక

బొంబాయి, నవంబరు 25

రాణి త్రిభువనదేవిలోపాటు నేపాల్ రాజు మహేంద్ర రోమునుండిస్వంత వ్యవహారంపై నేడిక్కడకు వచ్చారు. విమానాశ్రయంలో వారికి ముఖ్యమంత్రి గవర్నరు హాజరు వి. వి. వెరియర్, తదితరులు స్వాగతం చెప్పారు

తంతి తీగల చోరీ నిరోధక బిల్లుపై రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 25

అక్రమంగా తంతి తీగలను కలిగి ఉండటాన్ని నిషేధించే 1950 చట్టానికి సంబంధించిన సవరణ బిల్లుపై రాజ్యసభలో నేడు చర్చ ప్రారంభమైంది

తంతి, టెలిఫోన్ లైన్లను వెయ్యటానికి ఉపయోగించే రాగి తీగల చోరీకి విధించే జరిమానా మొత్తాన్ని పెంచడమే యీ సవరణ బిల్లు ఉద్దేశమని రవాణాశాఖ సహాయ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ బిల్లును ప్రవేశపెడుతూ చెప్పారు.

ఇటీవల రాగితీగల చోరీలు పెరిగాయనీ. 1966 - 67 సంవత్సరాల కాలంలో 10,468 చోరీలు జరిగాయనీ, వాటివలన 3 లక్షల 34 వేల రూపాయల నష్టం వాటిల్లిందనీ మంత్రి చెప్పారు. విదేశాలనుండి దిగుమతి చేసుకోవలసి వస్తున్న రాగి వెల చాలా ప్రియంగా ఉంటున్నది.

జరిమానాను పెంచినంతమాత్రాన చోరీలు తగ్గుతాయని తనకు నమ్మకం లేదనీ, రాగి తీగల స్థానంలో కోక్ - యాక్సియల్ కేబుళ్ళను మైక్రోవేవ్ తీగలనూ వాడాలనీ, బిల్లును బలపరుస్తూ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎమ్. పి. భార్గవ చెప్పారు.

బిల్లుపై చర్చ రేపుకూడా కొనసాగుతుంది.

భారత రైల్వేల సవరణ బిల్లు

ప్రతిపాదనకు ప్రతిపక్ష సభ్యుల తీవ్ర ప్రతిఘటన

న్యూఢిల్లీ, నవంబరు 25

సెప్టెంబరు 19 నాటి కేంద్ర ఉద్యోగుల సమ్మెను నిషేధించేందుకుగాను సెప్టెంబరు 14 న రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సు స్థానంలో రైల్వేమంత్రి భారత రైల్వేల (సవరణ) బిల్లు ప్రవేశపెట్టడాన్ని లోక్‌సభలో ప్రతిపక్షాలకు చెందిన పలువురు సభ్యులు నేడు తీవ్రంగా ప్రతిఘటించారు.

అలుకు స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పీలూమోడీ సైతం ఈ బిల్లు దేశపు న్యాయ చట్టాలకే విరుద్ధమని విమర్శించారు.

కాంగ్రెసు సభ్యులు మొత్తంమీద యీ బిల్లును బలపరచినప్పటికీ, సెప్టెంబరు 19 సమ్మె సందర్భంగా శిక్షితులైన కేంద్ర ఉద్యోగులపట్ల సానుభూతి చూపటం అవసరమని చెప్పారు.

1890 నాటి రైల్వే చట్టం రైల్వే ప్రయాణీకుల భద్రతకు భంగకరంగానూ, రైల్వే ఆస్తి పాస్తులకు నష్టదాయకంగాను ప్రవర్తించిన వారికి జరిమానాలను విధించింది.

ప్రస్తుతపు బిల్లు రైళ్ళ రాకపోకలకు రైల్వే ఉద్యోగులు గాని. యితరులు గాని ఎట్టాలపై బైరాయించటాన్ని, రైల్వే ఉద్యోగులు పనిని గమ్మొట్టడాన్ని, పికెటింగ్ చెయ్యడాన్ని నిరోధిస్తుంది.

సభ్యుల ప్రశ్నల పరంపర మూలంగా సభలో రైల్వేమంత్రి శ్రీ సి. యం పూనాచా తనబిల్లును ప్రవేశపెట్టే సరికి 90 నిముషాలు పట్టింది.

శ్రీ ఫెర్నాండెజ్ తీర్మానంపై చర్చను రైల్వేమంత్రి బిల్లుపై చర్చతో ముడిపెట్టడాన్ని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కుంటే ప్రభృతులు తీవ్రంగా విమర్శించారు.

శ్రీకాకుళంజిల్లాలోని ఒక గ్రామంలో ఇటీవల పొలం తగాదా మూలంగా జరిగిన కొట్లాటలో నలుగురికి గాయాలు తగిలాయి వారిలో ఒకని పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదని చెక్కలినుండి వార్త.

భారత్ - పోలెండ్‌ల సంయుక్త సమావేశం

న్యూఢిల్లీ నవంబరు 25

మూడురోజులపాటు జరుగనున్న భారత్-పోలెండ్ దేశాల సంయుక్త సమావేశం నేడు యిక్కడ ప్రారంభమైంది

ఈ సమావేశంలో పోలెండు చెందిన సాంస్కృతిక ద్విసభ్య- ప్రతినిధివర్గం పాల్గొన్నది

1968-70 సంవత్సరాలకు సాంస్కృతిక ప్రతినిధివర్గాల మార్పిడి కార్యక్రమానికి ఈ సమావేశం తుదిరూపమిస్తుంది.

షెడ్యూల్డు కులాల సంక్షేమానికి పార్లమెంటరీ కమిటీ

రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 25

షెడ్యూల్డు కులాలు. షెడ్యూల్డు తరగతుల పార్లమెంటరీ సంక్షేమ కమిటీ నియామకానికి నేడు రాజ్యసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

ఈ సందర్భంగా కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎం.పి భట్టాచార్య మాట్లాడుతూ హరిజనులపై దేశంలో జరుగుతున్న ఘాతుకాలపై గత ఆగస్టునెలలో ఢిల్లీలో రెండు రోజులపాటు జరిగిన సదస్సులో శ్రీయుతులు జగ్‌జీవన్ రామ్, డి సంజీవయ్య విమర్శించిన విషయాన్ని దృష్టికి తెచ్చారు. గిరిజనులు ఇంకా దరిద్రదశకు దిగజారుతున్న తీరుపై ఆయన తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

ఇదేవిధమైన కమిటీలను రాష్ట్ర ప్రభుత్వాలుకూడా ఏర్పాటు చేయాలని సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ రాజ్యసభలో అన్నారు.

ఈ కమిటీ సాంఘిక సంక్షేమశాఖలకు సలహా లిస్తుంది.

గత 20 సంవత్సరాలుగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతుల వారి పట్ల ఏ విధమైన శ్రద్ధచూపలేదని ప్రతిపక్షాలు చేసిన విమర్శకు సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జె. బి. ముత్యాలరావు క్రోసి వుచ్చారు.

వెనుకబడ్డ తరగతికి చెందిన విద్యార్థులకు ద్రవ్యసహాయంలో ప్రభుత్వం వెనుకంజ వేయదని శ్రీ మీనన్ అన్నారు.

1964-65 లో సెకండరీ విద్యకోసం విద్యార్థులకు రు. 616866. కాలేజీ విద్యార్థులకు రు. 108024 స్కూలర్ షిప్‌లు యిచ్చామనీ 1967-68 లో 50 మంది షెడ్యూలు కులాల విద్యార్థులకు. 42 మంది షెడ్యూల్డు తరగతులవారికి విదేశాలలో విద్యనభ్యసించేందుకు స్కాలర్ షిప్‌లు మంజూరు చేశామని మంత్రి చెప్పారు.

1965 లో 312255 ఎకరాల భూమి షెడ్యూల్డు కులాల వారికి, 122844 ఎకరాల భూమి షెడ్యూల్డు తరగతులవారికి పంచామని ఆయన తెలిపారు.

ఐ సి. ఎస్. ఐ ఎ. ఎస్.పు చెందిన 221 రిజర్వు పదవులను వీరికి యిచ్చామని ఆయన చెప్పారు.

లావోస్‌లో విమాన ప్రమాదం

32 మంది మృతి

వియంతియాన్, నవంబరు 25

సొవన్నాఖేత్‌నుండిబయలుదేరిన అమెరికా విమానం కూలిపోయినందువల్ల నేడు 32 మంది ప్రయాణీకులు చనిపోయారు.

ఇక్కడి 273 కి మీటర్లు ఆగ్నేయంగా ఆసగా సావన్నాఖేత్‌కు మూడు మైళ్ళ దూరంలో ఈ విమానం కూలిపోయింది.

కడప కలెక్టరు బసకు 34 ఎకరాలు

హైదరాబాదు, నవంబరు 25

కడప కలెక్టరు నివాసానికి 34 ఎకరాలు కేటాయించ బడిందని నేడు రాష్ట్ర శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేయబడింది.

19 జిల్లాలో మొత్తం జిల్లా కలెక్టర్లభవనాల అవరణల వైశాల్యం 145 ఎకరాలు వుంటుంది.

పార్లమెంటుకు శ్రీ కృష్ణమీనన్ పోటీ

న్యూఢిల్లీ, నవంబరు 25

హోషియార్‌పూర్ నియోజకవర్గంనుండి పార్లమెంటుకు శ్రీ వి. కె. కృష్ణమీనన్ పోటీ చేస్తారని తెలియవచ్చింది.

కాంగ్రెస్ పార్టీకి చెంది శ్రీ కృష్ణమీనన్ - పోటీగా అభ్యర్థులను నిలబెట్టి కాంగ్రెస్ పార్టీలు అయ తమ అభ్యర్థులను పోటీ పెడుతున్నాయి.

రాలుతున్న జుట్టు రాని ఇంగ్లీషు

అహమ్మదాబాద్ విద్యార్థులను పీడిస్తున్న తక్షణ సమస్యలు

అహ్మదాబాద్, నవంబరు 25

"రాలిపోతున్న జుట్టు" అహ్మదాబాద్ కళాశాలల్లోని యువతులకు పెద్ద సమస్యగా తయారై కూర్చుంది. మనస్తత్వ శాస్త్రానికి సంబంధించిన బి. ఎమ్. సంస్థ యిటీవల యిక్కడ జరిపిన పరిశోధనలో ఈ విషయం బయటపడింది.

ఈ పరిశోధన ప్రకారం కళాశాలల్లోని యువతుల్లో 84 శాతం మంది యీ సమస్యను ఎదుర్కొంటున్నారు.

ఈ పరిశోధనమీద యువతులను ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలు సుటుంబానికీ వివాహానికీ, సెక్సుకీ సంబంధించినవి కావనీ, వ్యక్తిగత, విద్యా విషయక, సామాజిక, వృత్తి, మత, నైతిక విషయాలకు సంబంధించినవేనని తేట తెల్లమైంది.

అలహాబాద్ కళాశాల విద్యార్థినులకు తలనొప్పి కలిగించే మరో సమస్య ఇంగ్లీషుభాష. దాదాపు 60 శాతం మంది యువతులు తమ ఇంగ్లీషు భాషాజ్ఞానాన్ని పెంచుకోవాలను కుంటున్నారు. 36 శాతం మందికి సైగా ఇంగ్లీషు లెక్చరర్లను అర్థం చేసుకోలేక పోతున్నారు. దాదాపు మరో అంతమంది తరగతుల్లో ప్రశ్న లడిగటానికి విడియ పడతున్నారు.

స్నేహితులు, సెక్సు వివాహం, సాంఘిక విషయాలకు సంబంధించిన సమస్యలు. ఉబ్బరంతులు బాలికల కళాశాలల్లో చదువుకున్న యువతులకన్న, సహవిద్య అమల్లోవున్న కళాశాల విద్యార్థినులకు అధికంగా ఉన్నాయని యీ పరిశోధన తెలియపరుతోంది.

వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులు

కేరళ రైతులకు గోవిందన్ నాయర్ విజ్ఞప్తి

త్రిచూర్, నవంబరు 24

ఆహారంలో స్వయంసమృద్ధి సాధించడానికి వీలుగా వ్యవసాయంలో యంత్రాలు ఉపయోగించాలనీ సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేయాలని కేరళ రైతులకు వ్యవసాయ మంత్రి శ్రీ యం. యన్. గోవిందన్‌నాయర్ నేడిక్కడ ఒక బహిరంగసభలో విజ్ఞప్తి చేశారు.

కేరళ కర్షకసంఘ సదస్సు సందర్భంగా ఈ బహిరంగసభ జరిగింది.

వాణిజ్య పంటలనుండి కేరళ 133 కోట్ల రూపాయలు సంపాయించిందనీ. అయితే ఈ మొత్తంలో 100 కోట్ల రూపాయలు ప్రజల ఆహార అవసరాలు తీర్చడానికి విలువగా అహార ధాన్యాలు కొనుగోలు చేసిందని అన్నారు.

రైతులు వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులు ఉపయోగిస్తే యీ మొత్తాన్ని రాష్ట్రాన్ని పారిశ్రామికీకరణ చేయడానికి ఉపయోగించవచ్చునని అన్నారు.

వ్యవసాయ - పారిశ్రామిక కార్పొరేషన్ ఏర్పాటుతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు కొంతమేరకు పరిష్కరించవచ్చునని అన్నారు.

జోండ్-6 అపూర్వ ప్రయోగాలు

మాస్కో, నవంబరు 25

చంద్రగోళంపై మానవుని దింపేందుకు అపూర్వమైన పూర్వావసర ప్రయోగాలను అంతరిక్ష నౌక జోండ్-6 విజయవంతంగా పూర్తిచేసిందని సోవియట్ యూనియన్ నేడు వెల్లడించింది.

అంతరిక్ష శాస్త్రీయ పరిశోధనకు. చంద్రునికి మరింత సమీపంగాపోయే సందర్భంలోను చంద్రుని ఉపరితలానికి అంతరిక్ష నౌక కక్ష్యను సరిదిద్దడంలోను అవసరమైన మ్యాపులను తయారు చెయ్యడానికి జోండ్-6 సంపాదించిన సమాచారం విశేషంగా ఉపయోగపడుతుందని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా తెలియజేసింది.

చంద్రోపరితల స్వభావాన్ని, చంద్రగర్భ శాస్త్ర. ప్రాదేశిక వివరాలను పరిశీలించిన పిమ్మట జోండ్-6 భూమికి తిరిగి వచ్చిందని ప్రావ్దా వివరించింది.

చంద్రునిలోని అందకార భాగానికి సంబంధించిన వింతలను. విశేషాలను జోండ్-6 సేకరించిందని ప్రావ్దా తెలిపింది

లస్తీ తీసేసిన తర్వాత నష్టం 29 లక్షలు, 70 వేలు కాగా యీ సంవత్సరం నష్టం రు. 11 లక్షల, 21 వేలు మాత్రమే

పోయిన సంవత్సరపు పరిస్థితి కన్న ఈ ఏటి ఉత్పత్తి 22 శాతం పెరిగినప్పటికీ ఫ్యాక్టరీ సిబ్బందికి పూర్తిగా చెల్లించగలేక పోయింది. ఇంజనీరింగు ఉత్పత్తుల అమ్మకాలు సక్రమిపోవటంతో ప్రాగా కంపనీ లాభాల కాళాలు దెబ్బతిన్నాయి.

పదోన్నతుల సంఖ్య

1968 మార్చి. 31 నాటికి ప్రాగా ఉద్యోగుల సంఖ్య 1363 (అందులో పని కార్మికులు 2[illegible], సిబ్బందిగా తగినవారు 449 సగం సగం నైపుణ్యం కలవారు 567, మిగతా అరి పదోన్నతులు 96 మంది.)

జీతాలు, వేతనాలు, యితర సౌకర్యాలు గల కార్మికులకు ఈ సంవత్సరం అధిక చిక మొత్తం రు 47 లక్షల 79 వేలు.

సినీ నటీ నటులకు రాష్ట్రపతి అవార్డులు

న్యూఢిల్లీ, నవంబరు 25

ఫిలిం పరిశ్రమలో నిర్మాణాత్మకమైన పాత్రను వహించినందుకు గాను దేశంలోని ప్రముఖ సినీ నటీ నటులను రాష్ట్రపతి నేడు విజ్ఞాన భవనంలో సన్మానించారు.

1967 సంవత్సరానికిగాను ఉత్తమ సినిమాలకు జాతీయ అవార్డులు బహూకరించారు, దాదాపు 50 మంది నటీనటులను సత్కరించారు.

అందులో ఉత్తమ్ కుమార్, నర్గిస్, మనోజ్ కుమార్, నిమ్మి, సత్యజిత్ రాయ్ సునీల్‌దత్‌లు వున్నారు.

నటనలో మంచి కళానైపుణ్యాన్ని ప్రదర్శించినవారికి "భరత్" "ఊర్వశి" అనే కొత్త అవార్డులను ప్రదానం చేస్తున్నందుకు రాష్ట్రపతి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

"రాత్ ఔర్ దిన్" చిత్రంలో నటించిన నర్గిస్‌కు "ఊర్వశి" అనే అవార్డును ప్రదానం చేశారు.

బెంగాలీ చిత్రాలు "అంతోని ఫిరింగి" "చిరియాఖానా"లలో నటించిన ఉత్తమ్ కుమార్‌కు "భారత" అవార్డు లభించింది.

హతెబజారె అనే బెంగాలీ చిత్రానికి 1967 సంవత్సరపు రాష్ట్రపతి బంగారు పతకం లభించింది.

రచయిత, డైరెక్టరు, నటుడు మనోజ్ కుమార్‌కు "ఉపకార్" తాలూకు రాష్ట్రపతి వెండిపతకం లభించింది.

"హమ్‌రాజ్ చిత్రంలో నటించిన" సునిల్ దత్‌కు ప్రాంతీయ అవార్డు లభ్యమైంది

ఉత్తమడైరెక్టరు బహుమతి సత్యజిత్ రాయ్ పొందారు

ఉపకార్ చిత్రంలోని దేశభక్తి గేయం "మేరేదేశ్‌కి ధర్తీ సోనా ఉగ్లా" అనేపాట పాడిన మహేంద్రకపూర్‌కు అవార్డు లభించింది.

నాగర్‌కోయిల్ ఉప ఎన్నికకు మార్క్సిస్టు అభ్యర్థి

మద్రాసు, నవంబరు 25

నాగర్‌కోయిల్ నియోజకవర్గం నుండి లోక్ సభ ఉపఎన్నికకు మార్క్సిస్టుపార్టీ సభ్యుడు పోటీ చేస్తాడని నేటిరాత్రి యిక్కడ మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఎ. కె గోపాలన్ పి. టి. ఐ. కి తెలిపారు.

బూ విధానం కాంగ్రెస్‌ను, స్వతంత్ర పార్టీని ఓడించడమేనని ఆయన అన్నారు.

అభ్యర్థి పేరును ఈనెల 27 న ప్రకటిస్తామని తమిళనాడు కార్యనిర్వాహకతో జరిగిన సమావేశంలో తీర్మానించినట్లు ఆయన చెప్పారు.

ఉగ్రవాద పార్టీని, 'జనశక్తి'ని నిషేధించాలట

కాంగ్రెస్ సభ్యుని ప్రతిపాదన

హైదరాబాద్, నవంబరు 25

ఈనాటి శాసనసభ సమావేశంలో శ్రీ ఎ వాసుదేవరావు అనే కాంగ్రెస్ సభ్యుడు ఉగ్రవాద మార్క్సిస్టుపార్టీని. ఆ పార్టీ పత్రిక 'జనశక్తి' ని నిషేధించాలని కోరారు.

ఉభయ శాసనసభల సంయుక్త సమావేశంలో చేసిన ప్రసంగానికి గవర్నరును అభినందిస్తూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెడుతూ శ్రీ వాసుదేవరావు పై ప్రతిపాదన చేశారు. మార్క్సిస్టులకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో విశ్వాసంలేదనీ హింసాపూరిత విప్లవం కోసం వారు బహిరంగంగా కృషిచేస్తున్నారనీ వారి అధికార పత్రికకూడా కృషిచేస్తోందనీ ఆయన వాదించారు

కేరళ సచివాలయం వద్ద నిరవధిక నిరశనదీక్ష

తిరువనంతపురం, నవంబరు 25

కొట్టాయం జిల్లా పూంజార్‌లో కల్లుగీత పనివారిపై పోలీసులు, ఎక్సైజు సిబ్బంది జరిపిన లాఠీ ఛార్జీపై న్యాయ విచారణ జరపాలని కోరుతూ పూంజార్ గీతపనివారి సంఘ కార్యనిర్వహణ సమితి అధ్యక్షుడు శ్రీజోసెఫ్‌తెల్లి కేరళ ప్రభుత్వ సెక్రటేరియట్ వద్ద నేడు నిరవధిక నిరాహారదీక్ష పూనారు.

తాము గీసిన కల్లుపై రేట్లను హెచ్చించవలసిందిగా కల్లుగీత పనివారు గత కొద్దిరోజులుగా ఆందోళన జరుపుతున్నారు.

తమ డిమాండ్లకోసం కల్లుషాపుల ఎదుట శాంతియుతంగా ప్రదర్శన జరుపుతున్న కల్లుగీత పనివారిపై పోలీసులు, ఎక్సైజు సిబ్బంది విచ్చలవిడిగా జరిపిన లాఠీఛార్జీపై న్యాయ విచారణ జరపవలసిందిగా శాసనసభలో కమ్యూనిస్టుపార్టీ సభ్యులు డిమాండ్ చేశారు కూడా.

ఈనెల 30 న పికెటింగ్

కొట్టాయం, నవంబరు 25

భారత కమ్యూనిస్టుపార్టీ పలంటిడ్లు ఈనెల 30 వ తేదీన ఈ జిల్లాలోని అన్ని ఎక్సైజు ఆఫీసుల ముందు పికెటింగ్ జరుపుతారు.

ఈ నిర్ణయాన్ని కొట్టాయంజిల్లా కమ్యూనిస్టు సమితి నేడు అత్యవసర సమావేశం జరిపి తీసుకొన్నది.

వేతనాల హెచ్చింపును పూన్‌జార్ రేంజ్ గీత కార్మికులు గత 31 రోజులుగా జరుపుతున్న ఆందోళనకు మద్దతుగా ఈ పికెటింగు జరుపబడుతుంది.

ఇటీవల పోలీసు స్టేషన్లపై ఉగ్రవాదులు జరిపినదాడులకు సమితి ఆందోళనను వ్యక్తం చేసింది. అరాచకానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని తీర్మానించింది.

5 లక్షల విలువచేసే విలాస వస్తువుల పట్టివేత

బొంబాయి, నవంబరు 25

దాదాపు 5 లక్షల రూపాయలు విలువచేసే విదేశీ విలాస వస్తువులను నేడు అవినీతి నిరోధక అధికారులు పట్టుకున్నారు.

పట్టుకున్న వస్తువులలో 26,400 ఆస్ట్రేలియా సిగరెట్ కేసులు, 22 800 అమెరికా పేకలు, 950 సూట్ బట్టల ముక్కలు. ఇంకా ఇతర ఖరీదైన బట్టలు వున్నాయి. ఇవి అన్నీ మొత్తం 106 గోనె సంచులలో దాచిపెట్టబడి వున్నాయి.

ప్రాంకు వాడకంపై పరిమితి విధింపు

—ఫ్రెంచి ప్రభుత్వం ఆదేశాలు

పారిస్, నవంబరు 25

ఫ్రాంక్ విలువ తగ్గించేదిలేదని నిర్ణయం తీసుకున్న అనంతరం దాని వాడకంపై పరిమితులు విధిస్తూ ఫ్రెంచ్ ప్రభుత్వం కొన్ని ఆదేశాలు జారీ చేసింది.

ఇందులోనే ఒకభాగంగా ఫ్రాన్స్ నుండి విదేశ విహార యాత్రలకు వెళ్ళేవారు 500 ఫ్రాంకులు అనగా రు 750 కన్నా ఎక్కువ తీసుకుపోగూడదు.

వ్యాపారస్తులకు రోజుకు 270 ఫ్రాంకులు అనగా రు 300 నుండి 2000 ఫ్రాంకులు అనగా రు. 3000 వరకు కేటాయింపబడ్డాయి.

ఈ నిబంధనలు వచ్చే డిసెంబరు 31 నుండి అమలులోకి వస్తాయి. ఫ్రాంకులతో విదేశీ మారకం లోగడ మాదిరిగా కాకుండా ప్రభుత్వంఅనుమతితోజరుపవలసి వుంటుంది.

ద్రవ్యమార్కెట్టులో అనిశ్చిత స్థితి వున్నా డిగోల్ అవలంబించిన దృఢవైఖరి మూలంగా ఫ్రాంకు ఎరవతి పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

ఫ్రాంకు విలువ తగ్గింపు వదంతులు వ్యాపించిన అనంతరం స్తంభించిపోయిన లావాదేవీలు బ్రసెల్స్‌లోని ప్రధాన నగరాలలో తిరిగి యథావిధిగా కొనసాగుతున్నాయి.

అయినా ఇంకా ఎప్పుడైనా మార్పులు రావచ్చు ననే సందేహం వర్తకులలో వుంది.

నేడు బ్యాంకులు తెరిచిన తర్వాత ఫ్రాన్స్‌లో ఫ్రాంకు వ్యాపారం డాలర్‌కన్నా బాగా సాగింది.

ఇక్కడి కేంద్ర బ్యాంకులో డాలరును 4 9576 ఫ్రాంకులకు కొనడం, 4,9800 ఫ్రాంకులకు అమ్మడం జరుగుతున్నది.

స్టెర్లింగు విలువ 2 3850 డాలర్లు వుంది. అనగా గత మంగళవారం ప్రస్తుత సంక్షోభం మూలంగా లావాదేవీలు అపుచేసినపుడువున్న విలువకన్నా కొద్దిగా పెరిగింది. అ స్పుడు డాలరురేటు 2.3825 వుంది.

జ్యూరిచ్‌లో ఫ్రాంకు విలువ శాంతిపరిగా 4.9740 కు పెరిగింది.

ఫ్రాంకు ఫర్టులో ఫ్రాంకు. స్టెర్లింగు పరిస్థితి మెరుగుగానే వుంది. 100 ఫ్రాంకుల విలువ 80.50 నుండి 80.30 మార్కులవరకు వుంది.

బ్రిటిష్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

లండన్, నవంబరు 25

బ్రిటిష్ ప్రభుత్వ ఆర్థిక విధానంపై ప్రతిపక్ష కన్సర్వేటివ్‌పార్టీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం 328-251 ఓట్లతో నేడు కామన్స్ సభలో వీగిపోయింది. ప్రభుత్వ పక్షానికి 77 ఓట్ల మెజారిటీ లభించింది

అవిశ్వాస తీర్మానంపై చర్చకు సమాధానంచెబుతూ బ్రిటిష్ ఆర్థిక మంత్రి జెంకిన్స్ బ్రిటిష్ ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక చర్యలు దాన్‌లో 10 దేశాల సమావేశంలో ఇచ్చిన హామీలమూలంగా వచ్చినవి మాత్రం కాదని తెలియపరిచారు. ప్రాంకు విలువ మారేటప్పుడైతే ప్రాంకుకు సంబంధించి బ్రిటన్ నాణేల విలువలను వాటివిలువల మధ్య తేడాను అదే విధంగా ఉంచాలని బ్రిటన్ ప్రభుత్వం భావించిందని ఆయన తెలిపారు.

అంతకు ముందు బ్రిటన్ కన్సర్వేటివ్ నాయకుడు ఎడ్వర్డ్‌హీత్ అవిశ్వాసతీర్మానంపై మాట్లాడుతూ విల్సన్ ప్రభుత్వం ఆర్థికవ్యవహారాలలోఅ సమర్థవంతమైందనీ అంతర్జాతీయ సంక్షోభం ఏర్పడి, ఆ పరిస్థితిపై ప్రభుత్వం తీసుకోవలసిన ఆర్థిక చర్యల విషయమై దాన్ సమావేశంలో వత్తిడి పొందాల్సి వచ్చిందని వాదించారు.



దక్షిణ రంజీ :

మద్రాసుచేతిలో అంధ్ర ఓటమి

తిరుచినాపల్లి, నవంబరు 25

నేడిక్కడ మద్రాసు-ఆంధ్ర జట్ల మధ్య జరిగిన దక్షిణ మండల రంజీట్రోఫీ పోటీలో మద్రాసు జట్టు 7 వికెట్ల ఆధిక్యతతో ఆంధ్ర జట్టును ఓడించింది. మద్రాసు ఈ పోటీలో పూర్తి పాయింట్లతోపాటు వేగంగా స్కోరు చేసినందుకు బోనస్ పాయింటునుకూడ సంపాదించింది.

మద్రాసు జట్టు అట ఇంకా 1 గంట ఉండగానే ఈ విజయాన్ని సాధించింది.

లంచ్ సమయానికి 6 వికెట్లు నష్టపోయి 149 పరుగులు సాధించిన ఆంధ్ర జట్టు 9 వికెట్ల నష్టానికి 189 పరుగులుచేసి ఇన్నింగ్సు డిక్లేరుచేసింది.

తరువాత రెండవ ఇన్నింగ్సును ప్రారంభించిన మద్రాసు జట్టు సులభంగా 45 పరుగులు సాధించి ఈ విజయాన్ని సాధించింది.

స్కోరు వివరాలు:

ఆంధ్ర. 60. (8)

మద్రాసు : 205, 45 (3 వికెట్లకు.)

పి. ఆర్. కాలేజి విజయం

కాకినాడ, నవంబరు 25

నేడిక్కడ జరిగినక్రికెట్‌పోటీలో పి ఆర్. గవర్నమెంటు కాలేజీ జట్టు 27 పరుగుల ఆధిక్యతతో ఇంజనీరింగ్ కాలేజి జట్టును ఓడించింది. మరొక పోటీలో రంగరాయ మెడికల్ జట్టు ఆంధ్రా పేపరు మిల్సు జట్టును ఓడించింది.

పి. ఆర్. కాలేజి కెప్టెన్ గోపీనాథ్ 3 బౌండరీలు, ఒక సిక్సర్‌తో కలిపి మొత్తం 56 పరుగులు సాధించారు.

స్కోరు వివరాలు :

పి. ఆర్. కాలేజి - 7 వికెట్లకు 121 పరుగులు (గోపీనాథ్ 56 మిడియాలు 20 నాటౌటు బషీర్ అహ్మద్ 51 పరుగులకు 3 వికెట్లు)

ఇంజనీరింగ్ కాలేజి : 94 (విశ్వేశరావు 33 నాటౌటు. గోవిందరాజ్ 38 పరుగులకు 5 వికెట్లు, సుబ్బారావు 20 పరుగులకు 3 వికెట్లు(. రంగరాయ మెడికల్ కాలేజి 93, (పి. యస్. రామ్ 20, ప్రసాద్ 30, మహేశ్వర్ 22 పరుగులకు 2 వికెట్లు). ఆంధ్ర పేపర్‌మిల్సు 92 (బి. ఎ. పి. రావు 31, నరూర్‌కర్ 25. పి యస్. రామ్ 18 పరుగులకు 2 వికెట్లు, ప్రసాద్ 28 పరుగులకు 5 వికెట్లు.)

మధు, విజయల ఓటమి

న్యూఢిల్లీ, నవంబరు 25

నేడిక్కడ ప్రారంభమయిన ఢిల్లీ లాన్ టెన్నిస్ పోటీలో జానియర్సు మధుసూదన్, విజయభాస్కర్‌లు 6-1, 1-6, 4-6 తో టి. సి. ఖన్నా, సి లాల్ చేతిలో ఓడిపోయారు.

ఆసక్తికరంగా జరిగిన మరొక సింగిల్సు పోటీలో సర్వీసెస్ బాంఫియన్ జి. కాటర్ 8-6 6-2 స్కోరుతో రవిని ఓడించాడు.

త్రీల సింగిల్సు పోటీలో కమల్‌రూప్ 6-0 స్కోరుతో పూనమ్‌ఢాబెను ఓడించింది. మరొక పోటీలో ఉన్నతి గుప్తా 6-1, 6-4 స్కోరుతో రీటాను ఓడించింది.

జాతీయ బ్రిడ్జిపోటీలు ప్రారంభం

లక్నో, నవంబరు 25

10వ జాతీయ బ్రిడ్జిపోటీలను నేడు మేజర్ జనరల్ జి. భరత్ సింగ్ ప్రారంభించారు.

15 రోజులపాటు జరిగే పోటీలో మొత్తం 500 మంది పాల్గొంటున్నారు.

ఇటలీలో ఐక్యసంఘటన ప్రభుత్వం

క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీ సన్నద్ధం

రోమ్ నవంబరు 25

సోషలిస్టులు,రిపబ్లికన్‌లతో కేంద్రస్థాయిలో వామపక్ష ఐక్యసంఘటన ఏర్పరచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇటలీ క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీ నేడు ప్రకటించింది. అయితే అంతకు ముందు తమ నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సి ఉందన్నారు

అయిదు రోజుల క్రితం రాజీనామా చేసిన పార్టీ కార్యవర్గం తిరిగి నిన్నరాత్రి ఎన్నుకోబడింది. కాబట్టి తాజా మిస్సులు కొత్త ప్రభుత్వాన్ని ఏర్పరచేందుకు సంప్రదింపులు జరిపే స్థితిలో ఉన్నామని పార్టీ తెలిపింది.

గత గురువారం రాజీనామా చేసిన మారియానో రుమోర్‌ను పార్టీ కార్యదర్శిగా ఉండాల్సిందిగా పార్టీ డారియు కమిటీ వత్తిడి చేసింది. కాబట్టి బహుశా అతడే కొత్త ఐక్య సంఘటనకు నాయకత్వం వహించే అవకాశం ఉంది.

గున్నార్ జారింగ్ శాంతి ప్రయత్నాలు

గడువు పొడిగిస్తూ త్వరలో ఉథాంట్ ప్రకటన

జెనీవా, నవంబరు 25

పశ్చిమాసియా - సమస్య ఎరిష్కారానికి కృషి జరుపుతున్న ఐ. రా. స. శాంతి దూత గున్నార్ జారింగ్ శాంతి ప్రయత్నాల గడువును మొదట అనుకున్న డిసెంబరు 1 నుండి పొడిగించాల్సిందిగా నిపాయ్సు చేయబడిందని ఈజిప్టు విదేశాంగ మంత్రిత్వశాఖ సన్నిహితవర్గాలు నేడు తెలిపాయి. ఈవిషయాన్ని ఎ. ఎఫ్. పి. వార్తాసంస్థ తెలియచేస్తున్నది.

ఈ కాలపరిమితి పొడిగింపును ఉథాంట్ త్వరలో ప్రకటించగలరని కూడా ఆవర్గాలు తెలిపాయి.

గత సంవత్సరం నవంబరులో గున్నార్ జారింగ్ ఈ పనిమీద నియుక్తులయారు. ఆయన వచ్చేవారం నిరోసియాలోని తన ఆస్థాన కార్యాలయానికి తిరిగి వెళ్ళగలరని తెలుస్తున్నది.

ఆత్మహత్యా సదృశమైనపంథా

ఎస్. ఎస్. పి; పి. ఎస్. పి. ఎన్నికల ఒప్పందంపై బీహార్‌కమ్యూనిస్టుపార్టీవిమర్శ

పాట్నా, నవంబర్ 25

బీహార్ మధ్యంతర ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీని మినహాయించి యస్. యస్. పి., పి. యస్. పి. లోక్ తాంత్రిక్ కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల ఒప్పందం కుదుర్చుకోవడం ఆత్మహత్య సదృశమైన పంథాఅని బీహార్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నేడు తీవ్రంగా విమర్శించింది.

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నేడొక పత్రికా ప్రకటనయిస్తూ ఎన్నికల ఒప్పందంలో కమ్యూనిస్టుపార్టీని మినహాయించడం వామపక్ష ప్రజాతంత్రశక్తులకు పెద్ద దెబ్బ అని తెలిపింది.

బీహార్ ప్రజలు కనీస కార్యక్రమంపై అన్ని వామపక్ష ప్రజాతంత్ర పార్టీల ఐక్యత కొరకు ఎదురు చూస్తున్నప్పుడు అలాంటి ఐక్యతను నిరాకరిస్తూ పై పార్టీల నాయకులు ఎన్నికల ఒప్పందం కుదుర్చుకోవడం ఆత్మహత్య సదృశ్యమైన విషయం అని తెలిపింది.

ఎన్నిక ఒప్పందాలపై ఐక్యసంఘటన తుది నిర్ణయం?

పశ్చిమ బెంగాల్‌లో

కలకత్తా, నవంబరు 25

పశ్చిమ బెంగాల్‌లో ఫిబ్రవరిలో జరవనున్న మధ్యంతర ఎన్నికలలో తమకు కేటాయించిన సీట్లకంటే ఎక్కువ సీట్లతో తమ అభ్యర్థులను పోటీ పెడతామని ఎస్.ఎస్.పి; పి. యస్. పి. లు చేసిన బెదిరింపు దృష్ట్యా ఎన్నికల ఒప్పందం సమస్యపై ఐక్య సంఘటన డిసెంబరు 2 న ఒక నిర్ణయం చేస్తుంది.

ఈ విషయాన్ని నేడిక్కడ ఐక్యసంఘటన ప్రతినిధి తెలియజేశారు.

శాసనసభలోని మొత్తం 280 స్థానాల్లో యస్.యస్.పి.కి 17 స్థానాలను ఐక్య సంఘటన కేటాయించింది. ఇటీవల మరో మూడు సీట్లను యస్.యస్.పి. అదనంగా డిమాండ్ చేసింది యస్.యస్.పి. తాజాగా చేసిన డిమాండ్‌ను త్రోసిపుచ్చి, డిసెంబరు 2 నాటికి తుది నిర్ణయం జరగనున్న దృష్ట్యా. లోగడ కేటాయించిన సీట్లతో తృప్తిపడి ఒక నిర్ణయానికి రావలసిందిగా ఐక్యసంఘటన ప్రతినిధి తెలిపారు.

పి. యస్. పి. ఐక్యసంఘటన భాగస్వామి పార్టీ కాకపోయినా, మిడ్నాపూర్ జిల్లాలోని ఒక వర్గం ఐక్య సంఘటనతో ఎన్నికల ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందం మేరకు ఆ జిల్లాలో వారు 4 సీట్లకు పోటీ చేస్తారు. ఇటీవల మరో సీటుకు పోటీ పెట్టాలని వారు నిర్ణయించారు. ఐక్య సంఘటన యిటువంటి నిర్ణయాలను సహించదని ఆ ప్రతినిధి చెప్పారు.

డిసెంబరు 2 నాటికి మిడ్నాపూర్ జిల్లా పి. యస్. పి. తన విధానాన్ని తెలియజేయడంలో విఫలమైతే, ఐక్యసంఘటన ఎన్నికల ఒప్పందాన్ని రద్దు చేస్తుందని ఆయన అన్నారు.

వరద బాధితులకు సహాయ చర్యలు

పశ్చిమబెంగాల్ గవర్నరు ప్రకటన

కలకత్తా, నవంబరు 25

పశ్చిమ బెంగాల్లోని ఉత్తరప్రాంత జిల్లాలలో కొండవరదలు కూలినందువల్ల, వరదలవల్ల నష్టానికి గురైనవారికి తొందరగా పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం కార్యక్రమాన్ని చేబట్టినా. ఆ కార్యక్రమం ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం అందించే మొత్తం సహాయంపై ఆధారపడి వుంటుందని పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీధర్మవీర నేడిక్కడ చెప్పారు.

ఉత్తరప్రాంత జిల్లాలలో ఐక్యసంఘటన ప్రజా ఉద్యమాన్ని దీర్ఘకాలం కొనసాగిస్తుందనీ, డిసెంబరు 20 న ఆ జిల్లాలలో హర్తాళు సార్వత్రిక సమ్మె జరపాలని చేసిన నిర్ణయాలను గవర్నర్ దృష్టికి తేగా ఉత్తరజిల్లాల ప్రజల పునరావాస కార్యక్రమాన్ని త్వరితం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ధర్మవీర చెప్పారు.

ఉత్తర బెంగాల్‌లో జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు ఆ ప్రాంతాల్లో యీ నెల ప్రారంభంలో పర్యటించిన కేంద్ర పరిశీలక బృందం కేంద్రానికి తన నివేదికను యింకా సమర్పించలేదని గవర్నరు తెలిపారు.

ఉత్తర బెంగాల్‌లో సహాయం, పునరావాస కార్యక్రమాలకుగాను 40 22 కోట్లు ఇవ్వవలసిందిగా కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు.

లీషావ్‌చీ తొలగింపుపై పెకింగ్ రేడియోవ్యాఖ్య

హాంగ్‌కాంగ్, నవంబరు 25

మావో గనక అవక పోయినట్లయితే లీషావ్‌చీ తన పాటికి చైనాను అమెరికా వలసగా మార్చివేసి ఉండేవాడని లీషావ్‌చీ ప్రయత్నాలను నిరోధించేందుకే మావో మూడేళ్ళక్రితం సాంస్కృతిక విప్లవాన్ని ప్రారంభించారని పెకింగ్ రేడియో తెలిపింది.

"పాటిల్‌ను బయటకు నెట్టండి"

కాంగ్రెస్‌వాదులకు చంద్రశేఖర్ విజ్ఞప్తి

జైపూర్, నవంబరు 25

కాంగ్రెస్‌పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ప్రసంగించేవారిపై తిరుగుబాటు చేయడం గానీ, లేదా రహస్యా జాతీయకరణ, ప్రభుత్వ రంగం, రాజభరణాలు, కంపెనీ విధానాలను సంబంధించి పార్టీ విధానాలపై బహిరంగంగా మాట్లాడుతూ దాడిచేస్తున్న కాంగ్రెస్ నాయకుడు యస్. కె. పాటిల్‌ను "బయటికి నెట్టడం" గానీ చేయాలని "యంగ్ టర్క్స్" నాయకుడు శ్రీ చంద్రశేఖర్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో పిలుపు యిచ్చారు.

ఎ. ఐ. సి సి. ఆమోదించిన దశసూత్ర ఆర్థిక కార్యక్రమాన్ని తాము (యంగ్ టర్క్సు) ప్రచారం చేశామనీ, అలా చేసినందుకే తమను "ఇబ్బందులు కలుగజేసే వారని" అంటున్నారని అన్నారు.

పార్టీకి సంబంధించిన ప్రతి సమస్యపై పాటిల్ బహిరంగంగా విభేదించాడు.

ప్రభుత్వరంగం సక్రమంగా పనిచేయడం లేదంటే నేను అంగీకరిస్తాను. అయితే, ప్రభుత్వరంగం అన్న అభిప్రాయాన్నే నేను సవాల్ చేయలేను."

పార్టీనుండి తొలగింపు

విజయవాడ, నవంబరు 26

విజయవాడపట్టణ కమ్యూనిస్టు సమితి ఈ దిగువ ప్రకటన చేస్తున్నది :

పార్టీ నిర్ణయాలను ధిక్కరించి విశాలాంధ్ర పత్రికనుసహితం కోర్టుఉత్తరువు ద్వారా నిలిపివేయడం, పార్టీకిటీర నిద్రోహం చేసి, రాష్ట్రపార్టీ కార్యవర్గంచే, పార్టీనుండి బహిష్కరించబడిన శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు ప్రస్తుతం సాగించుతున్న పార్టీ వ్యతిరేక విచ్ఛిన్న కార్యకలాపాలలో ప్రత్యక్షంగా పాల్గొంటూ, పట్టణసమితి ఆదేశాలను సహితం ధిక్కరించి. పార్టీలో అసత్యప్రచారంచేసి. మరాలుకట్ట ప్రయత్నిస్తున్న శ్రీయుతులు బండారు కనకారావు (25 వార్డు)' కె. సాంబిరెడ్డి (30 వార్డు) వై. వి. రామకోటయ్య (25 వార్డు) లను పార్టీ సభ్యత్వంనుండి తొలగిస్తూ పట్టణ కమ్యూనిస్టు సమితి తీర్మానించింది.

పార్టీ సభ్యులు, పార్టీ శాఖ కార్యదర్శులు చాలా మెలకువతో వ్యవహరించాలి. పార్టీని విచ్ఛిన్నం చేయజూస్తున్న వ్యక్తులు, శక్తుల నుండి పార్టీని కాపాడుకోవటంలో పూర్తిగా సహకరించాలని పట్టణ సమితి కోరుతూ ఉంది.

భారత - నేపాల్ వాణిజ్య ఒప్పందం

నేపాల్ వాణిజ్యమంత్రి వివరణ

ఖాట్మండు, నవంబరు 25

భారత్ నేపాల్‌ల మధ్య ఇటీవల జరిగిన వాణిజ్య ఒప్పందం రెండుదేశాల ఆర్థిక వాణిజ్య సంబంధాలు మరింత పటిష్టపరంతమయేందుకు సహకరిస్తుందని నేపాల్ వాణిజ్య మంత్రి సురేంద్రబహదూర్ బస్నీట్ అన్నారు.

ఆయన యిక్కడ నేపాల్ వాణిజ్య పారిశ్రామిక మండలి సమావేశంలో నిన్నసాయంత్రం ఈ విషయాన్ని చెప్పారు.

ప్రాచీన కాలంనుండి భారత్ - నేపాల్‌ల మధ్య కొనసాగుతున్న ఈ సంబంధాలు ఈ ఒప్పందం అమలుజరపటం మూలంగా మరింత పటిష్టమౌతాయని, నేపాల్ అభివృద్ధి పట్ల భారత్ చాలా శ్రద్ధకనబరచిందని ఆయన అన్నారు.

ఇటీవల మంత్రిత్వస్థాయిలో జరిగిన సంప్రదింపులలో తీసుకొన్న నిర్ణయాలు నిజాయితీతో అమలు జరిపేందుకు కృషి చేయాలన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో గత వారం జరిగిన లారీ ప్రమాదంలో డ్రైవరు క్లీనరు గాయపడ్డారని వార్త.

పెనుగాలిలో నౌకమునక

ఫిలిప్పీన్స్‌లో

మనీలా, నవంబరు 25

మధ్య ఫిలిప్పీన్స్‌లో నిన్న సంభవించిన పెనుగాలి మూలంగా దక్షిణ ఫిలిప్పీన్స్‌లో సెబు అనే దీవివద్ద ఒక పెద్దనౌక, మరికొన్ని చిన్న చిన్న ఓడవలు మునిగిపోయినట్లు నావికాదళం నేడు ధృవీకరించింది నౌకలో సిబ్బంది అంతా క్షేమంగా ఉన్నట్లు ఆ వర్గాలు తెలిపాయి అయితే ఎవరూ మరణించినట్లుగాని తప్పిపోయినట్లుగాని సమాచారం అందలేదు.

గంటకు 62 మైళ్ళ వేగంతో ఆ పెనుగాలి వీచింది.

పంచాయతీలకు స్వయంపాలనహక్కు

సూర్యాపేట, నవంబరు 25

పంచాయతీరాజ్ సంస్థలు స్వయం పరిపాలన చేసేందుకు అధికారాలను కలుగచేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమయిన నిర్ణయం తీసుకోవాలని 5 వ అఖిలభారత పంచాయతీ పరిషత్ మహాసభ రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది.

భారతదేశంలో ప్రజాస్వామ్యం కొనసాగాలంటే రాజకీయ వేత్తలు కృషిచేయాలని పంచాయతీరాజ్ పరిషత్ మహాసభ ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు. పెరుగుతున్న రాజకీయ అస్థిరతవల్ల మహాసభ ఆందోళన వ్యక్తంచేసింది. రాజ్యాంగం ప్రకారం పంచాయతీకార్యక్రమాలను అమలు పరచాలని ఆ మహాసభ కోరింది.

తెలుగు ఆయింట్‌మెంట్

బి-టెక్స్

తామర, దురద, మరుపులకు

బి-టెక్స్ బొంబాయి

వర్తమాన పరిణామాలకు మార్గదర్శిని

వర్తమాన వైరుధ్యాలు చోదకశక్తులు	పేజీలు 30	వెల : 0-20
చరిత్ర నేర్పిన గుణపాఠాలు	పేజీలు 44	వెల : 0-20
మార్క్సిజం - లెనినిజం కమ్యూనిస్టుపార్టీ ఐక్యత	పేజీలు 25	వెల : 0-30

ప్రతులకు :

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, ఏలూరురోడ్డు: విజయవాడ-2

విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజార్: హైదరాబాద్.

ADMARK

SOVIET UNION Illustrated Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00

SOVIET WOMAN Monthly Magazine — 1 - Year 5.00; 2 - Year 7.00; 3 - Year 10.00

Moscow NEWS Weekly Newsmagazine — 1 - Year 4.-; 2 - Year 7.00; 3 - Year 9.00

SPORT in the USSR Sports Monthly — 1 - Year 4.00; 2 - Year 6.00; 3 - Year 8.00

soviet FILM Screen Monthly — 1 - Year 8.00; 2 - Year 12.00; 3 - Year 16.00

Culture and LIFE Cultural Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00

INTERNATIONAL AFFAIRS Foreign Affairs Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00

SOVIET LITERATURE Literary Monthly — 1 - Year 7.00; 2 - Year 11.00; 3 - Year 14.00

New TIMES Political Weekly — 1 - Year 6.00; 2 - Year 9.00; 3 - Year 12.00

Subscription Campaign

GIFT

12-sheet multi-coloured calendar 1969 depicting Folk Dances of the USSR. 2-year and 3-year subscribers will receive, in addition, calendar for 1970 and 1970, 1971 respectively. Calendars limited, subscribe early to avoid disappointment.

COMPETITION — 1969

	GIFT
Collectors of 50 to 250 subscribers	A Diary for 1969
Collectors of 251 to 500 subscribers	Alarm Clock
Collectors of 501 to 800 subscribers	Electric Shaver
Collectors of 801 to 1500 subscribers	Wrist Watch
Collectors of 1501 to 2500 subscribers	Camera
Collectors of above 2500 subscribers	Transistor Radio

FOR TOP COLLECTORS : Ten day's Free Trip to the USSR

All the above collectors will receive, in addition, a Diary for 1969.

A WINDOW ON THE SOVIET UNION

SUBSCRIBE NOW

ADMARK

Visalaandhra Publishing House

Eluru Road Centre : : Vijayawada-2

Visalaandhra Book House

Sultan bazar : : Hyderabad

తుప్పు వార్త

కిషి డీసెల్ ఇంజిన్ దీనికి మిగతావాటికి తేడా ఏమిటి?



క్రిషి డీసెల్ ఇంజిన్ ఎసెంబ్లీలోనే ఆ తేడా ఉంది. ఇది మీకు ఒకటి రెండురోజుల వాడకంతోనే తెలుస్తుంది. స్ప్రింగ్ బ్రుబులోకాని, బేరింగులు చెడడంకాని, వాల్వులు అట్టే అరగడం తరగడంకాని జరగదు. ఎలాంటి భంగం కలగకుండా మీ అవసరాలకు అదుకొని అతి సమర్థంగా పనిచేస్తుంది.

క్రిషి డీసెల్ ఇంజిన్‌ని చక్కని తరగతి ఇంజిన్లతో పోల్చి చూడవచ్చు! మా ప్రతి ఇంజిన్ ఫ్యాక్టరీనుండి విడుదల చేయకముందే ఒకటికి పదిసార్లు సూక్ష్మాతి సూక్ష్మంగా పరిశీలింపబడుతుంది. ఇది నిరాటంకంగా పనిచేయగల సమర్థవంతంగా నిర్మించబడింది. నేడే క్రిషి డీసెల్ ఇంజిన్ కొనండి. దాని సత్ఫలితాలను మీరు పొందండి!

క్రిషి ఇంజిన్స్ (ప్రైవేట్) లిమిటెడ్
ఇండస్ట్రియల్ ఎస్టేట్, సనత్‌నగర్
హైదరాబాదు-18 (ఆం. ప్ర.)

Kiron

ఆంధ్రప్రదేశ్ డీలర్లు :— మెసర్స్ రాయలసీమ ఏజన్సీస్, అనంతపూర్ * మెసర్స్ వెంకటేశ్వర ఏజన్సీస్, బద్వేలు, కడప జిల్లా * మెసర్స్ శ్రీ దుర్గా ట్రాక్టరువర్క్సు, 8/327B అల్‌పాడ్ పేట, కడప. * మెసర్స్ కిసాన్ ట్రేడింగ్ కార్పొరేషన్, కెనాల్‌రోడ్డు, పాలకొల్లు * మెసర్స్ శ్రీ లక్ష్మీ ట్రేడింగ్ కార్పొరేషన్, స్టేషన్‌రోడ్, గుంటూరు. * మెసర్స్ విజయ ఎలక్ట్రికల్స్, స్టేషన్‌రోడ్డు, ఏమ్మం. * మెసర్స్ వన ఇండస్ట్రియల్స్, (ప్రై) లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కంపెనీ ఎదురుగా కర్నూలు. * మెసర్స్ వన ఇండస్ట్రియల్స్ (ప్రై) లిమిటెడ్, పనగర్తి, మహబూబ్‌నగర్ జిల్లా. * మెసర్స్ శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కంపెనీ సిద్దిపేట, మెదక్ జిల్లా. * మెసర్స్ రవి ఇంజనీరింగ్ అండ్ రేడియో ఏజన్సీస్, మెయిన్ రోడ్, సూర్యాపేట, నల్లగొండజిల్లా * మెసర్స్ రంగారెడ్డి ఫిదెల్, జేమోడ్, నిజామాబాద్. * మెసర్స్ విజయ ఎలక్ట్రికల్స్ జె.ఎ.యస్. రోడ్, పుంగనూరు. * మెసర్స్ రత్నాకర్ అండ్ బ్రదర్స్, మెయిన్ రోడ్, అదిలాబాద్. * మెసర్స్ సంజయ్ ఏజన్సీస్ పోస్ట్ P O & తాలూకా అదిలాబాద్‌జిల్లా * మెసర్స్ జుజనసిల్లి కిసాన్ కార్పొరేషన్, చిత్తూరుబస్‌స్టాండు, మదనపల్లి, చిత్తూరుజిల్లా. * మెసర్స్ కె.పి.కె.కృష్ణయ్య, నల్లూరురోడ్, మైదూర్, కడప-జిల్లా. * మెసర్స్ ఉప్పల శ్రీనివాస్, సూర్యాపేట, నల్లగొండజిల్లా. * మెసర్స్ బి.గొండ్ల లక్ష్మీనారాయణ అండ్ జి. వెంకటయ్య, నల్లగొండ. * మెసర్స్ లక్ష్మీ ఏజన్సీస్ P B నెం. 24 14/273 అలంపూర్, కర్నూలు. * మెసర్స్ మీర్జా అగా రహీంబేగ్, సిర్సూర్ - కాగజ్ నగర్. * మెసర్స్ పూర్ణానంద ఇంజనీరింగ్ వర్క్సు, కర్నూలురోడ్డు, చీరాలరేవు. * మెసర్స్ నవరాజ్ ఏజన్సీస్ కార్పొరేషన్, అరికట్ల రోడ్, నెల్లూరు * మెసర్స్ చీర రాములు పశ్వారావు, రామారెడ్డి * మెసర్స్ శ్రీ లక్ష్మీ ఏజన్సీస్, శ్రీకాకుళం. * మెసర్స్ మంచిరియాల్ ఆటో స్టోర్సు, మంచిరియాల్, అదిలాబాద్‌జిల్లా. * మెసర్స్ మోటూరు & జనరల్ ఏజన్సీస్, స్టేషన్‌రోడ్డు, గుంటూరు. * మెసర్స్ యంత్రికల్చరల్ మినిరల్ సప్లయర్స్, 149 లాస్ట్రియరోడ్, సికింద్రాబాదు పక్క హైదరాబాదు తాలూకా, కరీంనగర్‌జిల్లా మరియు కర్నూలు తాలూకా. * మెసర్స్ శ్రీ రామా ఏజన్సీస్ 7/283 నాగిరెడ్డిపేట, నంద్యాల్ కర్నూలు జిల్లా. * మెసర్స్ విక్టర్ ట్రేడర్స్, సుబేదారుపేట, నెల్లూరు. * మెసర్స్ జైకిసాన్ ఏజన్సీస్, కావింకోట, విశాఖజిల్లా.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేమూలపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర అట్టు ప్రింటర్స్, విజయవాడ-4.